www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
02.04.2024
సంపుటి:2 సంచిక: 172

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

# కవితకు నో రిలీఫ్



- లిక్కర్ స్కామ్ కేసులో దక్కని ఊరట
- కుమారుడి పరీక్షల కోసం బెయిల్ అడిగిన కవిత
- విచారణ వాయిదా వేసిన కోర్టు
- కవిత విచారణకు సహకరిస్తున్నారు
- ఈ కేసులో ఆమెను అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదు
- లాయర్ అభిషేక్ సింఘ్వీ

వివరాలు 2లో

# తీహార్ జైలుకు అర్వింద్ కేజ్రీవాల్



- జ్యూడీషియల్ కస్టడీ విధించిన కోర్టు
- భార్య, మంత్రులను కలిసేందుకు పర్మిషన్
- భవిష్యత్ లో ఈడీ కస్టడీ కోరే చాన్స్
- జైలులో ప్రత్యేక గది.. ఆహారం, పుస్తకాలు, మందులు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

లిక్కర్ స్కామ్ కేసులో మరో సంచలనం చోటు చేసుకుంది. దేశ చరిత్రలో ఓ ముఖ్యమంత్రి తీహార్ జైలుకు వెళ్లనున్నారు. ఈ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కి జ్యుడీషియల్ కస్టడీ విధించిన కోర్టు.. తీహార్ జైలుకు తరలించాలని ఆదేశించింది. లిక్కర్ కేసులో కేజ్రీవాల్ కస్టడీ తాజాగా ముగియడంతో ఈడీ ఆయన్ని ఈ ఉదయం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టింది. కోర్టు ఆయనకు ఏప్రిల్ 15వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అలాగే తీహార్ జైలుకు తరలించాలని ఆదేశించింది. తీహార్ జైలుకు తరలించే ముందు భార్య సునీత, మంత్రులు అతిశీ, సౌరభ్ భరద్వాజ్‌లను కలిసేందుకు కోర్టు అనుమతించింది. ఇక.. ఇవాళ కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశపెట్టిన ఈడీ విచారణలో.. కేజ్రీవాల్ ఈ కేసు విచారణలో సహకరించడం లేదంటూ కోర్టుకు నివేదించింది. కేజ్రీవాల్ పొంతన లేని సమాధానాలతో దర్యాప్తును పక్కదోవ పట్టించే యత్నం చేస్తున్నారని.. అలాగే తన డిజిటల్ డివైస్‌లను పాస్‌వర్డ్‌లను సైతం ఆయన చెప్పడం లేదని ఈడీ కోర్టుకు తెలిపింది. అయితే కోర్టు కేజ్రీవాల్‌కు జ్యూడీషియల్ రిమాండ్ విధించినప్పటికీ.. భవిష్యత్తులో ఈడీ ఆయన్ని మరోసారి కస్టడీ కోరే అవకాశం కనిపిస్తోంది. ఇంకోవైపు.. తీహార్ జైల్లో కేజ్రీవాల్‌కు ప్రత్యేక వసతులు కల్పించాలని ఆయన తరఫు న్యాయవాది రిక్వెస్ట్ పిటిషన్ వేశారు. జైలులో ప్రత్యేక ఆహారం, మందులు, అలాగే పుస్తకాలను అనుమతించాలని కోరారు. అదనంగా మతపరమైన లాకెట్ ధరించేందుకు కేజ్రీవాల్‌ను అనుమతించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుగా ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఈడీ నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో విచారణ కోసం రావాలంటూ తొమ్మిది సార్లు ఈడీ ఆయనకు సమన్లు జారీ చేసింది. ఊరట కోసం కేజ్రీవాల్ కోర్టులను ఆశ్రయించినా లాభం లేకపోయింది. దీంతో.. సివిల్ లేన్స్‌లోని నివాసంలో మార్చి 22వ తేదీన తనిఖీల పేరుతో వెళ్లిన ఈడీ.. కొన్ని గంటలకే ఆయన్ని అరెస్ట్ చేసి తమ లాకప్‌కు తరలించింది. తద్వారా సీఎం పదవిలో ఉండగా అరెస్టైన తొలి వ్యక్తిగా కేజ్రీవాల్ రికార్డుల్లోకి ఎక్కారు.

# నేను కూడా బాధితుడినే..

- నా ఫోన్ కూడా ట్యాప్ చేశారు..
- పెద్ద తలకాయలు జైలుకెళ్లొచ్చు
- ఇలా పోలీసులను వాడిన సీఎం ఎవరూ లేరు..
- ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫైర్
- కేసీఆర్ డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారు..
- అందుకే అడ్డగోలుగా మాట్లాడుతున్నారు..
- కాళేశ్వరంపై మాట్లాడేందుకు సిగ్గుండాలని ఎద్దేవా




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వం పలువురు ప్రతిపక్ష నేతలు, వారి కుటుంబ సభ్యులు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాపింగ్ చేయించిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో పలువురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ అయి ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తమ ఫోన్లు ట్యాపింగ్‌కు గురయ్యాయని పొలిటికల్ లీడర్లు తెరపైకి వస్తున్నారు. ఇప్పటికే తమ ఫోన్లు ట్యాప్ అయ్యాయని మాజీ మిగతా 2లో

# రాధాకిషన్ రిమాండ్ రిపోర్టులో సంచలనం

- ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు
- మరో సీనియర్ అధికారి పేరు తెరపైకి
- ఎస్ఐబీ మాజీ చీఫ్‌కు అత్యంత సన్నిహితుడు
- సీనియర్ అధికారితో పాటు ఇన్ స్పెక్టర్‌కు సైతం నోటీసులు

వివరాలు 2లో





# ఇంకా తేల్చాల్సినవి మూడే..!

- 14 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్
- తొమ్మిదో జాబితాలో వరంగల్ అభ్యర్థి ప్రకటన
- మిగిలినవి హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్
- నేడో రేపో ప్రకటిస్తారని హైకమాండ్ సంకేతాలు ?
- ఎన్నికల ప్రచారం షురూ చేసిన బీఆర్ఎస్‌చీఫ్ కేసీఆర్
- కరువు బారిన పడిన రైతులే లక్ష్యంగా వ్యూహాలు

వివరాలు 2లో



# వరంగల్ పార్లమెంట్.. కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య

- ప్రకటించిన కాంగ్రెస్ హైకమాండ్
- ప్రకటనకు గంట ముందే చెప్పిన మంత్రి కొండా సురేఖ
- కేసీఆర్‌టూర్‌పై హాట్‌కామెంట్స్..
- కేసీఆర్, కేటీఆర్‌త్వరలో జైలుకు వెళ్లొచ్చని వ్యాఖ్యలు

వివరాలు 2లో

# కరెంటు కోతలు ఉన్నాయా? లేవా?

## కాంగ్రెస్ మంత్రులు రైతుల ముందుకొచ్చి చెప్పాలి?

- గత పదేండ్లలో ఏనాడైనా సాగునీటికి, తాగునీటికి ఇబ్బంది కలిగిందా?
- రిజర్వాయర్లలో నీళ్లు నింపకుండా సర్కారు డ్రామాలు
- ఇదంతా చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే జరుగుతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర మంత్రులకు దమ్ము, ధైర్యం ఉంటే కరెంట్ కోతల్లేవని, సాగునీటి కొరత లేదని రైతుల ముందుకు వచ్చి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామంలో రైతులు గన్నెబోయిన మల్లయ్య, బోర్ల రాంరెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆనాటి తెలంగాణ రైతుల దుస్థితికి, అవస్థలకి చిహ్నంగా నిలిచిన బోర్ల రాంరెడ్డిని, ఆయన దీన పరిస్థితిని కేసీఆర్ వందల సార్లు చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. ముషంపల్లికి చెందిన రాంరెడ్డి పేరు బోర్ల రాంరెడ్డిగా మారింది. గన్నెబొయిన మల్లయ్య యాదవ్, బోర్ల రాంరెడ్డి పరిస్థితులు తెలుసుకున్న తర్వాత మనసున్న ప్రతి ఒక్కరికి బాధ కలుగుతుంది. అందుకే మల్లన్నను ప్రత్యేకంగా కలిసేందుకు ఈరోజు ముషంపల్లికి రావడం జరిగింది. రాంరెడ్డి అన్నను కలిసినా, మల్లన్నను కలిసినా, కొంతమంది మహిళలను కలిసినా, గత పది సంవత్సరాలలో ఏ రోజు తాగునీటికి, సాగునీటికి కొరత రాలేదని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పంటలు ఎండిపోయినయ్, తాగునీరు దొరకని పరిస్థితి మిగతా 2లో

### కరెంట్‌పై ఉత్తమ్ అవాస్తవాలు..

ఉత్తమ్ కుమార్ రెడ్డి సమస్యను పరిష్కరించకుండా ఉత్త మాటలు మాట్లాడుతున్నాడు. రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులంతా కూడా రాజకీయ చేరికల పైన దృష్టి పెట్టారు కానీ రైతాంగం సమస్యల పైన పెట్టలేదు. స్వయంగా ముఖ్యమంత్రి కేశవరావు ఇంటికి వెళ్ళినప్పుడు కూడా కరెంటు పోయింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంత బుఖాయించిన వాస్తవాలు వాస్తవాలే గాని అబద్ధాలు కావు. రాష్ట్ర మంత్రులకు దమ్ము, ధైర్యం ఉంటే రైతుల ముందుకు వచ్చి కరెంటు కోతలు, సాగునీటి కొరత లేదని చెప్పాలి. ఇదే మాట ముషంపల్లికి వచ్చి రైతులతో చెప్పాలని మంత్రులకు కేటీఆర్ సవాల్ విసిరారు. తమ పంటలు అన్ని ఎండిపోయి అప్పుల పాలయ్యామని, కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులు బాగున్నారని, మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని మల్లయ్య ఇటీవలే ఆకాంక్షించారు. మల్లయ్య వీడియో చూసి చలించిపోయిన కేటీఆర్.. నల్లగొండ వచ్చినప్పుడు తప్పకుండా కలుస్తా అని ట్విట్టర్‌లో తెలిపారు.. ఇచ్చిన మాట నిలుపుకుంటూ ఇవ్వాళ ముషంపల్లి గ్రామంలో రైతు మల్లయ్యను కేటీఆర్ కలిశారు.

# 9 గంటలకే.. మాడు వేడెక్కుతోంది!

- తెలంగాణలో మండిపోతున్న ఎండలు
- భానుడి భగభగలకు జనం ఉక్కిరి బిక్కిరి
- రాష్ట్రానికి ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ..
- వచ్చే 5 రోజులు , విపరీతమైన ఎండలు, వడగాలులు
- అవసరమైతేనే బయటకు వెళ్లాలని ఆఫీసర్ల సూచన

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మాడు వేడెక్కుతోంది. నెత్తి మీద నిప్పులు కురుస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. భానుడి భగభగలకు జనం విలవిలలాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే మంటను తలపిస్తున్న ఎండలతో.. గడప దాటాలంటే జనం భయపడుతున్నారు. మిగతా 2లో



# ఎండ దెబ్బలపై ప్రజలను చైతన్యం చేయండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి
- అధిక ఉష్ణోగ్రతలపై కలెక్టర్లతో సమీక్ష
- వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌చేసిందని వెల్లడి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రస్తుత ఏప్రిల్, మే నెలల్లో అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఎండలు ఉన్నందున వడదెబ్బ, డీహైడ్రేషన్ తదితర వ్యాధులకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, వడ్ల కొనుగోలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్‌మాట్లాడుతూ, ఈ రెండు నెలల్లో రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణా ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం లలో 45 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకుని తీవ్రమైన మిగతా 2లో

# కవితకు నో రిలీఫ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కోర్టులో చుక్కెదురైంది. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణ వాయిదా వేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 4న చేపడతామని తెలిపింది. తన చిన్న కుమారుడికి 11వ తరగతి పరీక్షలు ఉన్నాయని, ఈ సమయంలో కుమారుడికి తన అవసరం ఉందని, అందుకే ఏప్రిల్ 16 వరకు మధ్యంతర బెయిల్ లేదా సాధారణ బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. బెయిల్ పిటిషన్‌పై కోర్టులో వాదనలు వాడీవేడీగా జరిగాయి. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. కవిత విచారణకు పూర్తిగా సహకరిస్తున్నారని, ఈ కేసులో ఆమెను అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. సమన్లకు స్పందించినా, విచారణకు సహకరించినా అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సీఆర్‌పీసీ 160 ప్రకారం తొలి సమన్లలోనే ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈడీ అధికారులు కవితను ఒక్కోసారి రాత్రి కూడా విచారించారని చెప్పారు. ఈ సందర్భంగా అరుణ్ పిళ్లై స్టేట్‌మెంట్ అంశాలను సింఘ్వీ కోర్టు ముందుకు తెచ్చారు. ఆయన తొమ్మిది స్టేట్‌మెంట్‌లు ఒక రకంగా ఉంటే పదో స్టేట్‌మెంట్ పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. 18 నెలల ముందు దాఖలు చేసిన చార్జ్ షీట్, అడిషనల్ చార్జ్ షీట్‌లో నిందితురాలిగా, ముద్దాయిగా కవిత పేరు లేదన్నారు. ఇరు వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మార్చి 15న హైదరాబాద్‌లోని నివాసంలో కవితను ఈడీ అరెస్టు చేసింది. మార్చి 16న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచింది. ఈడీ 10 రోజుల కస్టడీ ఇవ్వాలని కోరగా, ఏడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ఆ తర్వాత మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడురోజులకే అనుమతించింది. కస్టడీ ముగియడంతో కవితను మార్చి 26వ తేదీన ఈడీ అధికారులు న్యాయస్థానంలో హాజరు పరిచారు. ఆపై కోర్టు కవితకు ఏప్రిల్ 9వ తేదీ వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది.

# నేను కూడా బాధితుడినే..



**మొదటిపేజీ తరువాయి**

ఎమ్మెల్యే రఘునందన్ రావు, కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మీడియా ముందుకు రాగా.. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు.

గత ప్రభుత్వ హయాంలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని అన్నారు. ఈ కేసు చాలా సీరియస్‌గా ఉంటుందని.. పెద్ద తలకాయలు జైలుకు వెళ్లే ఛాన్స్ ఉందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసులను విచ్చల విడిగా వాడుకున్న కేసీఆర్.. ఇప్పుడు వారు న్యూట్రల్‌గా ఉండాలని కామెంట్స్ చేయటం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల డబ్బులు పంపిణీ సహా.. అనేక రకాలుగా పోలీసులను కేసీఆర్ వాడుకున్నారు. ఈ రకంగా పోలీసులను వాడుకున్న చరిత్ర ఏ సీఎంకు లేదంటూ కీలక కామెంట్స్ చేశారు ఉత్తమ్. కేసీఆర్ జిల్లాల పర్యటనపైనా ఉత్తమ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డిప్రెషన్, ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారని అందుకే పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. పార్టీ మిగలదు అనే భయం ఆయనలో మొదలైందన్నారు. జాతీయ పార్టీ అని చెప్పి ఇంత త్వరగా ఏ పార్టీ కుప్పకూలలేదని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మిగలదని.. కేసీఆర్ కుటుంబసభ్యులు తప్ప అందులో ఎవరూ ఉండరని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. పంట బీమాను రద్దు చేశారన్న ఉత్తమ్.. కేసీఆర్ హయాంలో నష్టం జరిగితే రైతులకు బీమా పరిహారం ఇవ్వలేదన్నారు. కమీషన్ల కోసం ప్లాన్, డిజైన్లు లేకుండా ప్రాజెక్టులు నిర్మించారని.. కాళేశ్వరంపై మాట్లాడేందుకు సిగ్గుపడాలన్నారు.

# కరెంటు కోతలు ఉన్నాయా? లేవా?



**మొదటిపేజీ తరువాయి**

ఉందని తమ దీనావస్థను చెప్పుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు.

### కేసీఆర్ పర్యటన భయంతో.. నీళ్లను ఎత్తిపోస్తున్నారు

ఇది కాలం తెచ్చిన కరువు కాదు, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని ప్రతి ఒక్కరు చెబుతున్నారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా చూపించాలని... రిజర్వాయర్లలో నీళ్ళు నింపకుండా ఈ ప్రభుత్వం నాటకాలు ఆడింది. కానీ కేసీఆర్ పర్యటన భయంతో నంది పంప్ హౌస్‌లో ఎల్లంపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోసి కరీంనగర్‌కు నీళ్లు వదిలారు. నిన్నటిదాకా కాళేశ్వరం ఫెయిల్ అయిందని చెప్పి.. కానీ ఇదే రోజు అదే బాహుబలి మోటార్లతో కరీంనగర్‌కు నీళ్లు అందిస్తున్నారు. కేసీఆర్ ఉన్నన్ని రోజులు నాగార్జునసాగర్ నుంచి మొదలుకొని... టేయిల్ ఎండ్ దాకా ప్రతి ఒక్కరికి సాగునీరు అందింది. గత పది సంవత్సరాలలో ఏనాడు ఒక బోరు వెయ్యాల్సిన పరిస్థితి రాలేదు. కానీ గత నాలుగు నెలల్లో ఆరు బోర్లు వేసిన పరిస్థితి ఉందని రాంరెడ్డి చెప్పారు. ఈరోజు రైతాంగం పరిస్థితి దారుణంగా ఉంది.. చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల కలిగింది ఈ దుస్థితి. వంద పది రోజులు అయినా కూడా... నీళ్లు అందించలేని అసమర్థ పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చింది. కేవలం కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న దుర్మార్గపూరిత, చిల్లర తాపత్రయంతో లక్షల మంది రైతుల పంటలను ఎండబెట్టింది. ఎక్కడెక్కడ అయితే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేల పంట నష్టం అందించాలి. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు... కాంగ్రెస్ తెచ్చిన దుస్థితి.. కాబట్టి మీరు పరిహారం వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### రైతాంగానికి ధైర్యం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి లేదా..?

ఇప్పటివరకు ముఖ్యమంత్రి కానీ, ఒక్క మంత్రి కానీ రైతుల వద్దకి వెళ్లి పరామర్శించిన పాపాన పోలేదు. కానీ ప్రధాన ప్రతిపక్షంగా మేము, మా నాయకుడు కేసీఆర్ తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా మూడు నాలుగు జిల్లాలు తిరిగి రైతులకు పరామర్శించి ధైర్యం చెబుతున్నారు. రైతాంగానికి ధైర్యం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి లేదా..? ముఖ్యమంత్రి ఎక్కడున్నాడు... సమాధానం చెప్పాలి. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన పొంకణాల పోతిరెడ్డి రేవంత్ రెడ్డి ఎక్కడ పోయిండు..? వెంటనే రుణమాఫీ చేయనందుకు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. రాష్ట్ర రైతాంగం పక్షాన మా బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుంది. ఇప్పటికే 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. రైతులు ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వెంటనే క్వింటాల్‌కు రూ. 500 బోనస్‌ను అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తీసుకువస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# 9 గంటలకే.. మాడు వేడెక్కుతోంది!




**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతానికి 43 డిగ్రీల టెంపరేచర్లు నమోదవుతుండడంతో ముందు ముందు భానుడి ఉగ్రరూపం ఏస్థాయిలో ఉంటుందోనన్న ఆందోళన దడ పుట్టిస్తోంది. రాబోయే ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. సోమవారం నుంచి 15 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వడగాడ్పుల ముప్పు ఎక్కువగా ఉంటుందని ఐఎండీ సూచించింది. ప్రధానంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

సాధారణం కంటే రాత్రి పూట ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువగా నమోదవుతాయని అధికారులు తెలిపారు. ఎండల తీవ్రతతో ప్రజలు అవసరమైతేనే బయటకు వెళ్లాలని సూచిస్తున్నారు. ఏసీలు కూడా సరిపోనంత ఉక్కపోత రాబోతుంది బీ అలర్ట్ అంటోంది వాతావరణ శాఖ. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు బయటికి రావొద్దని హెచ్చరిస్తున్నారు అధికారులు. అదే సమయంలో రాత్రిపూట ఉష్ణోగ్రతలకు కూడా క్రమంగా పెరుగుతూ ఉండడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతేడాది రికార్డు స్థాయి ఎండలతో సమ్మర్ సీజన్ ప్రకంపనలు సృష్టించగా.. ఇప్పుడు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఈ ఏడాది కూడా అదే స్థాయిలో ప్రభావం చూపిస్తుందా.. అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



# ఎండ దెబ్బలపై ప్రజలను చైతన్యం చేయండి

**మొదటిపేజీ తరువాయి**

వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా వేసవిలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్తలపై ప్రజలను పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్లు, ఇతర మందులను పెద్ద మొత్తంలో పంపిణీ చేశామని, వాటిఅన్నింటినీ సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అందుబాటులో ఉంచామని శాంతి కుమారి వెల్లడించారు. అదే విధంగా, ఓఆర్ఎస్ పాకెట్లను కూడా ప్రతీ ఆశా కార్యకర్తల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఉపాధి హామీ పనుల కేంద్రాలవద్ద కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పిల్లలు, వృద్దులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా ఎండదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మంచినీటి సరఫరాను మరింత సమర్థవంతంగా చేసేందుకు ప్రతీ మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు సీఎస్‌తెలిపారు. ప్రతీ రోజు మంచినీటి సరఫరాను పర్యవేక్షించడానికి ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని, ప్రతీ వార్డు, గ్రామానికి మండల స్థాయి అధికారిని నియమిస్తున్నట్టు చెప్పారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం జిల్లాలో మంచినీటి సరఫరాను పర్యవేక్షిస్తారని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి పాలేరు జలాశయానికి తాగునీటి అవసరాలకు ఆదివారం ఉదయం కృష్ణా జలాలను విడుదల చేశారని, ఈ జలాలు పాలేరు ప్రాజెక్టుకు చేరుకునేలా నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో యాసంగి వడ్ల కొనుగోలుకు 7149 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, మరో నాలుగైదు రోజుల్లో ఈ కేంద్రాలన్నీ ప్రారంభమవుతాయని తెలియ చేశారు. ఇప్పటికే, ప్రారంభమైన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో ప్రయివేటు కాంటాలను తెరిచి ఎం.ఎస్.పీ కన్నా తక్కువ ధరకు కొనుగోళ్లు చేసే వారిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో మనవూరు మనబడి కార్యక్రమం కింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటినీ సంబంధిత ఏజెన్సీల ద్వారా వెంటనే ప్రారంభించి, వాటి పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్లను ఆదేశించారు.

## రాధాకిషన్ రిమాండ్ రిపోర్టులో
# సంచలనం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో పని చేసిన మరో సీనియర్ అధికారి పేరు తెరపైకి రాగా.. ఆయన్ను విచారించేందుకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సదరు అధికారి.. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అత్యంత సన్నిహితుడని సమాచారం. సీనియర్ అధికారితో పాటు ఓ ఇన్ స్పెక్టర్ కు సైతం నోటీసులు ఇచ్చి విచారించాలని దర్యాప్తు బృందం భావిస్తోంది. మరోవైపు, ఈ కేసులో రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాజీ ఓఎస్డీగా ఉన్న ఆయన్ను కేసులో ఏ4గా చేర్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతో భవ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాద్ నుంచి రూ.70 లక్షలు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. దుబ్బాక ఉప ఎన్నిక సందర్భంగా రఘునందన్ రావు, ఆయన బంధువుల నుంచి రూ.కోటి సీజ్ చేశామని అంగీకరించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చెందిన రూ. 3.50 కోట్లు సీజ్ చేశామని చెప్పారు. 2016లో ఓ వర్గానికి చెందిన అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని రాధాకిషన్ రావు వెల్లడించారని.. రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను అరెస్ట్ చేశారు. అటు, ఈ కేసులో కీలక వ్యక్తి అయిన ప్రభాకర్ రావు అమెరికా నుంచి హైదరాబాద్ వస్తున్నారని సమాచారం.

ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఈ కేసులో మొదట మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావును అరెస్ట్ చేసింది. విచారణలో ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా నేతల ఫోన్లు ట్యాప్ చేసి వారి ఎన్నికల సంబంధిత, వ్యక్తిగత విషయాలపై నిఘా పెట్టారని అభియోగాలున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన సమయంలో ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ఆడియో రికార్డు చేసిన హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేశారని పోలీసులు గుర్తించారు. ప్రణీత్ రావును విచారించగా.. అతను ఇచ్చిన సమాచారంతో మరికొందరి అరెస్టులు జరుగుతున్నాయి. తరువాత భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన దర్యాప్తు బృందం మార్చి 28న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు.

## వరంగల్ పార్లమెంట్.. కాంగ్రెస్ అభ్యర్థిగా
# కడియం కావ్య

**విశాల భారతి, న్యూఢిల్లీ:**

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ హైకమాండ్ ప్రకటించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య ఆదివారం కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అంతకుముందు కడియం కావ్యకు బీఆర్ఎస్ వరంగల్ లోక్‌సభ టికెట్ ఇవ్వగా.. ఆ పార్టీ నుంచి పోటీ చేసే ఉద్దేశం తనకు లేదంటూ ఆమె నిరాకరించారు. తెలంగాణలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాలకుగానూ కాంగ్రెస్ ఇప్పటి వరకు 14 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

కడియం కావ్య పేరును కొద్దిసేపట్లో కాంగ్రెస్ అధికారికంగా ప్రకటిస్తుందని ముందుగానే మంత్రి కొండా సురేఖ వెల్లడించడం గమనార్హం. మీడియాతో మాట్లాడిన ఆమె పొలం బాట కార్యక్రమం పేరుతో కేసీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నాడని ఆమె మండిపడ్డారు. కేసీఆర్ కు తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ఆడుతున్న డ్రామా అని ఆమె ధ్వజమెత్తారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకునేందుకు కేసీఆర్ ప్రయత్నమని ఆమె విమర్శించారు.

అంతేకాకుండా..'ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సెక్రటేరియట్ కు కూడా రాని కేసీఆర్ కు ఇప్పుడు రైతులు గుర్తు రావడం విడ్డూరం. హీరోయిన్ ల ఫోన్లు ట్యాపింగ్ చేసిన కేటీఆర్ ఇప్పుడు ప్రగల్భాలు పలుకుతున్నాడు. కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రజల సొమ్ము అంతా నీటి పాలు చేశారు. నిపుణుల పర్యవేక్షణలో నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కర్త కర్మ క్రియగా మారి నిర్మాణం చేయించాడు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం కడుగుతుంది. రేవంత్ రెడ్డి మీద మంచి మర్యాద లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారు. కవిత ఇప్పటికే శ్రీకృష్ణ జన్మస్థానం వెళ్లింది. ఫోన్ ట్యాపింగ్ లో కేటీఆర్ త్వరలో జైలుకు వెళ్లడం ఖాయం. అందుకే జైలుకు పోవడానికి ముందే రేవంత్ రెడ్డిని తిట్టాలని కేటీఆర్ చూస్తున్నాడు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ వెళ్లినా ఆశ్చర్యం లేదు' అని కొండా సురేఖ కామెంట్ చేశారు.




**కెనరా బ్యాంక్ సర్కిల్ ఆఫీస్ నారాయణగూడ లో అప్రైజర్లు కమిషన్ పెంచాలని సునీల్ కుమార్ డీజీఎం ఆర్ఓ రంగారెడ్డి మరియు సీనియర్ మేనేజర్లు వినోద్ కుమార్ ,సుబ్బారావు లకు వినతి పత్రం సమర్పించిన అప్రైజర్లు దారోజు అశోక్ చారి, కొండోజు కాసోజు రమేష్,రాఘవాచారి, ఆదిమూలం రఘు మరియు తదితరులు**

# ఇంకా తేల్చాల్సినవి మూడే..!

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తోన్న కొద్దీ తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. వలసలు, చేరికలు జోరుగా సాగుతున్నాయి. ప్రత్యేకించి ప్రతిపక్ష బీఆర్ఎస్ వలసల బెడదను ఎదుర్కొంటోంది. సీనియర్లు కూడా కేసీఆర్, ఆయన పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరుతున్నారు. ఈ పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోవడానికి కేసీఆర్‌సమాయాత్తం అయ్యారు. జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టారు. నీరు అందక ఎండిపోతున్న పంటలను పరిశీలించడానికి ఉద్దేశించిన పర్యటనలు ఇవి. కరువు బారిన పడ్డ రైతన్నలను పరామర్శించడం, వారిలో ధైర్యం నింపడానికి ఆయన ఈ పర్యటన చేపట్టారు. తెలంగాణలో గల 17 లోక్‌సభ నియోజకవర్గాలకు మే 13న కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించనుంది. ఒకే విడతలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4న ఫలితాలు వెలువడుతాయి. 17 లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్ ఖాతాలో ఎక్కువ సిట్టింగ్స్ ఉన్నాయి. 9 స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ క్యాండిడేట్లు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో తన సీట్ల సంఖ్యను భారీగా పెంచుకోవడానికి కాంగ్రెస్ కసరత్తు సాగిస్తోంది. ఇప్పటికే 14 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది కూడా. 8వ జాబితాలో నలుగురి పేర్లు, తొమ్మిదో జాబితాలో ఒకరి పేరును ప్రకటించింది. 8 వ జాబితాలో నిజామాబాద్ టీ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ ఆత్రం సుగుణ, మెదక్ నీలం మధు, భువనగిరి చామల కిరణ్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయగా.. 9వ జాబితాలో ఇటీవల చేరిన కడియం కావ్య పేరును సోమవారం కాంగ్రెస్‌హైకమాండ్ ప్రకటించి ఉత్కంఠకు తెరదించింది. మిగిలిన 3 లోక్‌సభ నియోజకవర్గాల్లో హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్.. 3 స్థానాలు అత్యంత కీలకంగా మారిన నేపథ్యంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని భావిస్తోంది. ఈ 3 స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయడానికి దేశ రాజధానిలో సోమవారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమైంది. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ దీనికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ హాజరయ్యారు.





# కాంగ్రెస్ లో చేరికల జోష్

## నైరాశ్యంలో బిఆర్ఎస్

**ఎల్బీనగర్, విశాలభారతి :**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జోరు మీద ఉంది. గత సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ గెలవకున్నా రాష్ట్రంలో ఆ పార్టీ ప్రభుత్వం అధికారంలో రావడంతో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జోష్ పెరిగింది. మధుయాష్కి గౌడ్ కేంద్ర బిందువుగా పార్టీలో చేరికల కార్యక్రమం వేగంగా సాగుతుంది. అందుకు భిన్నంగా గతంలో బిఆర్ఎస్ పార్టీ జోరు మీద ఉండేది. ప్రస్తుతం ఆ పార్టీ క్యాడర్ పూర్తిగా నైరాశ్యంలో ఉండిపోయింది. ఇక్కడ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి గెలిచిన పార్టీ క్యాడర్లో జోష్ లేకుండా పోయింది.

### లోక్ సభ సీటు గెలుపే ధ్యేయంగా

ఎల్బీనగర్ అనగానే గుర్తుకు వచ్చేది మలిదశ ఉద్యమాల పురిటిగడ్డ ప్రాంతం. ఇక్కడినుండే తెలంగాణ ఉద్యమం ఉగ్రరూతలూగి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికిన ప్రాంతం కావడంతో ఇక్కడ వివిధ ప్రాంతాల నుండి వచ్చి స్థిర నివాసం ఏర్పరుచుకున్న వారు చాలామంది ఉన్నారు. ఈ ఎల్బి నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ మల్కాజి గిరి లోక్ సభ పరిధిలోకి వస్తుంది. దేశంలో పెద్ద లోక్ సభ స్థానం గా మల్కాజి గిరి కి స్థానం దక్కింది.ఇక్కడి నుండి హేమా హేమీలు ఎన్నికల బరిలో నిలిచి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటివరకు ప్రాతినిధ్యం వహించారు.

### కాంగ్రెస్ లో చేరికల జోష్..

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత ఉన్న నాయకులు, మేధావులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే సేఫ్ గా ఉంటుందని భావించి టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ నేతృత్వంలో పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో చేరికలు జరిగినట్లు నేతలు తెలిపారు. ప్రస్తుతం ఎల్బీనగర్ లో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సందడి కనబడుతుంది. ప్రజలు కార్యకర్తలు జరిగిన పొరపాటును సరి చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వస్తున్నారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఎలాగైనా లోక్ సభ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని ప్రణాళిక రూపొందించి ఆదిశగా పార్టీ నాయకత్వం అడుగులు వేస్తున్నారు.

### నైరాశ్యంలో బిఆర్ఎస్..

టిఆర్ఎస్ పార్టీ నుండి ఈ ప్రాంతం ఎమ్మెల్యే గెలిచినా రాష్ట్రంలో ఆ పార్టీ ప్రభుత్వ ఏర్పడకపోవడంతో క్యాడర్ పూర్తిగా నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతోంది. ఉద్యమకారులు సైతం బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పదవులు దక్కలేదని మనో వేదనకు గురై పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారు. గెలిచిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే తమని పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఒకే వర్గానికి అనుకూలంగా ఉంటున్నట్లు భావించి పార్టీని వీడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలు సైతం పక్కచూపులు చూస్తున్నారు. ఇదే ఆదనుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను తమ పార్టీలో చేర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు.

### దళితులు సైతం..

బిఆర్ఎస్ పార్టీలో స్థానిక ఎమ్మెల్యే ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ వారికే అన్ని పదవులు, అవకాశాలు ఇస్తున్నారని గత వారంలో నియోజకవర్గంలో దళిత సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో కేవలం కాంగ్రెస్ పార్టీలో చేరే అంశం ఎజెండా గా పెట్టుకుని మాట్లాడుకున్నట్లు తెలిసింది. సమావేశం ఏర్పాటు చేసుకున్న ముఖ్యనేతలు గడిచిన సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు తీవ్రంగా శ్రమించిన వారే కావడం గమనార్హం. వీరంతా ముక్త కంఠంతో కాంగ్రెస్ లో చేరుటకు తీర్మానించుకున్నారని తెలిసింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మరుసటి రోజు వీరిని పిలిపించుకుని మాట్లాడినట్లు తెలిసింది. తాత్కాలికంగా బ్రేక్ పడినా మరో వారం పదిరోజులలో కాంగ్రెస్ లో చేరుటకు ముహూర్తం పెట్టుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.







# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**వనపర్తి, విశాల భారతి :** జిల్లాలో ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. తాగు నీటి సమస్య, ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, వడగాల్పులు నుండి రక్షణ పై సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఇప్పటికే సూక్ష్మ ప్రణాళిక రూపొందించి గ్రామం వారీగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మిషన్ భగీరథ నీళ్ళు సరిపడా ఉన్నాయని అయినప్పటికీ నివాటిని సరైన ప్రణాళిక ప్రకారం సరఫరా చేసేవిధంగా అధికారులను ఆదేశించారు. అన్ని రైస్ మిల్లులు 24 గంటలు నడవాలని జిల్లా నుండి ఇవ్వాల్సిన ధాన్యం ప్రతిరోజూ ఎఫ్.సి ఐ. కి పంపించేవిధంగా చూడాలని సూచించారు.

**వడదెబ్బ నుండి రక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక:**

ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లాలో ఏ ఒక్కరూ వడదెబ్బకు గురి కాకుండా కార్యాచరణ చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని ప్రాథమిక కేంద్రాల్లో వడదెబ్బకు వెంటనే చికిత్స అందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి ఆశ కార్యకర్త వద్ద అవసరమైన మేరకు ఒ ఆర్.ఎస్ ప్యాకెట్లు ఉండాలని అవసరమైన వారికి వెంటనే ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలు ఉదయాన్నే వెళ్లి 12 గంటల వరకు తిరిగి వచ్చేసేవిధంగా చూడాలని డి.ఆర్.డి. ఒ ను ఆదేశించారు. వడదెబ్బ, కొనుగోలు కేంద్రాలు, తాగు నీటి తదితర సమస్యల పై ఫిర్యాదుల కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 08545220353, 220351, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ను వీడనున్న నేతలు

- **కాంగ్రెస్ వైపు చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే, కార్పోరేటర్లు**



**కూకట్ పల్లి, విశాలభారతి:** ఎప్రిల్ కూకట్ పల్లి నియోజకవర్గంలో కారు ఖాళీ కానుందా? మైనార్టీ నేతలతోపాటు పలువురు నేతలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో కీలక పాత్ర పోషించిన నేతలు సైతం పార్టీని వీడి హస్తం గూటికి చేరేందుకు సిద్దమైనట్లు తెలుస్తుంది. అందులో స్థానిక ఎమ్మెల్యే తో పాటు మరో నలుగురు కార్పోరేటర్లు మూకుమ్మడిగా పార్టీ మారుతారన్న చర్చ సాగుతోంది. అందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని పార్టీ లో చర్చసాగుతోంది. సాధారణ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దమైన వారు నాడు పార్టీనీ వీడేందుకు వెనుకాడారు. కానీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాజకీయ సమీకరనాలు పూర్తిగా మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతో బీఆర్ఎస్ ఒక్కసారిగా డీలా పడింది. గత పదేళ్ళు ఇష్టానురాజ్యంగా పాలన సాగించిన వారి పప్పులు ఉడకడం లేదు,పైగా వారి చేసిన భూ దందా, అభివృద్ధి పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించి 60 గజాల ప్లాట్ పేరుతో పేదలకు అమ్మి డబ్బులు సొమ్ము చేసుకున్నారు. దీనితో చెరువు చుట్టుపక్కల పిట్టగూళ్ల వంటి గదులు వెలిశాయి. అంటే వారు ఏ మేరకు భూమలను అమ్మి వారి నుండి ఎంత పెద్ద మొత్తంలో డబ్బును తీసుకున్నారో ఆ పిట్ట గూళ్లవంటి ఇండ్లు చెప్పుతాయని స్థానికులు వెల్లడించారు.సాదుల్లా లేఅవుట్ లో భూములను అమ్ముకున్న నేతలు ఎవరు? ఆ సొమ్ము ఏ నేత జేబులోకి వెల్లిందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మారడంతో స్థానికులు ఒక్కసారిగా బయటకు వచ్చి తాము నష్టపోయామని కొద్ది మంది స్థానిక నేతలు ప్లాట్లు చేసి అమ్మకాలు చేపట్టి డబ్బును సొమ్ము చేసుకున్నారి ఆరోపించారు. దీనితో పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నిజనిర్ధాన కమిటి వేసి అసలు నిజాలను వెలుగులోకి తీసుకురావల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఇక సుందరీకరణ పేరుతో చెరువు భూముల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపించాయి. ఎఫ్టీఎల్ భూములను సైతం ఈ భూ కబ్జాదారులు వదిలిపెట్టలేదని ఆరోపనలు ఉన్నాయి. బీఆర్ఎస్ హయాంలో ఆ పార్టీ నేతలు అధికారులను బయపెట్టి నియమాలను తుంగలో తొక్కి అక్రమాలకు ఒడిగట్టారని వార్తుల వినిపించాయి.కాగా ఆయా అక్రమాల పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్చార్జీ బండి రమేష్ డిమాండ్ చేశారు. దీనితో అక్రమాలకు ఒడిగట్టిన నేతలు ఆయా పార్టీలను వీడి కాంగ్రెస్ గూటికి చేరితే ఈ చిక్కులు ఏం ఉండవన్న ఆలోచన తోనే కాంగ్రెస్ తో జతకట్టేందుకు పావులు కదుపుతున్నారు. అందుకోసం కలిసివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు దూకుడుగా ప్రయత్నాలు చేపట్టారు..బోయిన్ పల్లిలో ఓ పార్టీ నేత ఈ అంశాల పై ధర్నాలు, నిరసనలు చేపట్టగా ఆ నాయకుని పై కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ కు తీసుకువెల్లిన సందర్బాలు కూడా ఎన్నో అందరికి తెలుసు.ఇక చెరువుల్లో నిర్మాణాలు ఏంటీ అంటు ప్రశ్నించగా లాఠీ దెబ్బలు కూడా తప్పలేదు. ఇక కొద్ది మందిని స్థానిక నేతలు ప్రోత్సహించి ప్రభుత్వం భూమిని ఆక్రమించి పేదలకు అప్పనంగా కట్టబెడ్డి లక్షల రూపాయలు జేబుల్లో వేసుకున్నారు. ఆయా ఇండ్లకు జీఓ 59 కింద్ర రెగ్యూలరైజ్ చేసేందుకు అండగా ఉంటామని వివరణ ఇవ్వడం ప్రత్యేకం. బీఆర్ఎస్ అధికారం లో ఉన్న పదేళ్ల లో ఆ పార్టీలో పనిచేసిన నేతల ఆస్థులు కోట్లకు పరుగెత్తాయంటే ఏ స్థాయిలో వారు అక్రమాలకు పాల్పడ్డారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**అక్రమాలను ప్రోత్సహించింది మీరే? ఆపై బెదిరింపులా?**

అధికార దాహం తో ఇష్టాను సారింగా వ్యవహరించిన నేతలు తాజాగా చేతులు తుడుముకుంటున్నారు. వారు చేసిన తప్పులను ప్రశ్నించిన వారిని నివారించేందుకు పోలీస్ స్టేషన్ లో పిర్యాధు చేయడం, వినకుంటే వారి పై కేసులు పెట్టడం శరామామూలే. అందులో భాగంగా నియోజికవర్గం,రాష్ట్ర స్థాయి నేతలతో బెదిరింపులకు గురిచేసిన సందర్బాలు కోకొల్లలు. ఇలా వారు చూసింది వారి సొంతంకావాలి, అడుగు వేసిన ప్రాంతం వారు అనుచరుల చేతుల్లోకి వెల్లాలి. ఇలా పెద్ద మొత్తంలో అక్రమాలను ప్రోత్సహించారన్న ఆరోపణలు ఉన్నాయి..

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల పై విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. భూ ఆక్రమణ,భూ దందా, ఫోన్ ట్యాంపరింగ్, ధరణి అవకతవకలు, ఇలా ఒక్కొక్కటి తెరమీదకు వస్తున్నాయి. ఈ సందర్బంలోనే బోయిని పల్లి లో జరిగిన అక్రమాలు, భూదందా, అభివృద్ది పేరుతో జరిగిన ఆర్థిక దోపిడి పై విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసిన వారి పై చట్టపరంగా ,న్యాయపరంగా చర్యలు తీసుకుని అవినీతికి తావులేకుండా ప్రజలకు న్యాయం చేయాలని స్థానక ప్రజలు కోరుతున్నారు. అవినీతి పై చర్యలు తీసుకునేలా కాంగ్రెస్ నేత కూకట్ పల్లి ఇన్చార్జీ బండి రమేష్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జనం కోరుతున్నారు.

# బెట్టింగ్ నిర్వహాకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **జాజుల లింగంగౌడ్**



**సికింద్రాబాద్, విశాలభారతి:**

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహకులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో కోరారు. బెట్టింగ్ అనేది ఒక విషసంస్కృతి దీనివల్ల అనేక జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, అనేక కుటుంబాలు రోడ్డున పడి నాశనం అవుతున్నాయని అన్నారు. ఈ బెట్టింగ్ సంస్కృతి పట్టణాల నుండి గ్రామీణ ప్రాంతాలకు కూడా వ్యాపించిందని రెట్టింపు డబ్బులు వస్తాయని ఆశతో భార్యల మీద బంగారం తాకట్టు పెట్టి మరి బెట్టింగ్ లు పెడుతున్నారని పేర్కొన్నారు. చివరకు చాలామంది ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు.




# నీలం కోసం..సీడీ ఆవిష్కరణ

- **మచ్చలేని చంద్రుడు నీలం మధు**
- **ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్**



**పటాన్ చెరు,విశాలభారతి:**

రాజకీయాల్లో మచ్చలేని చంద్రుడు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అని ప్రముఖ సింగర్ నల్గొండ గద్దర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం నీలం మధు ముదిరాజ్ పై నల్గొండ గద్దర్ రూపొందించిన పాటకు సంబంధించిన సీడీని హైదరాబాదులో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నల్గొండ గద్దర్ మాట్లాడుతూ బడుగు జీవుల అభ్యున్నతి కోసం పార్లమెంటులో గల మెత్తాలంటే మన బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజును పార్లమెంటుకు పంపాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. గత కొన్ని ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బీద ప్రజలకు అండగా నిలబడుతున్న నీలం మధు లాంటి నాయకుడు పార్లమెంటుకు వెళ్తే ప్రజల తరపున గొంతెత్తి మన హక్కులను సాధించుకోవచ్చు అని చెప్పారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లంతా విజ్ఞతతో ఆలోచించి ఇంటి బిడ్డ నీలం మద్దు ముదిరాజ్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# భక్తులంటే బీజేపీ లీడర్లేనా?

- నేను హనుమాన్ చాలీసా రెండు నిమిషాల్లో చదివేస్తా
- మోడీ ఈ దేశానికి చేసిందేంటి?
- 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?
- ప్రతి ఒక్కరి అకౌంట్ లో 15 లక్షలు ఎందుకు పడలేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలోని బీజేపీ నేతలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు చురకలంటించారు. వీళ్లే భక్తులు అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మనం కూడా దేవుళ్లను పూజిస్తామని, తాను రెండు నిమిషాల్లోనే హనుమాన్ చాలీసా చదివేస్తానని హరీశ్‌రావు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో సోమవారం హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.

పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసిందేమీ లేదు. బీజేపీ మాట వింటే జోడి.. వినకపోతే తెల్లారి ఈడీ.. ఇది నేడు ఈ దేశంలో రాజకీయ పరిస్థితి. విదేశాల్లో నల్లధనం తెస్తామని, ఒక్కొక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తామన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. ఈ పదేండ్లలో ఒక కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను పొట్టన పెట్టుకుంది బీజేపీ ప్రభుత్వం. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు. బీజేపీ పాలనలో ఈ దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం పెరిగింది. బీజేపీ పాలనలో సీబీఐ, ఈడీ కేసులు మాత్రం పెరిగాయని హరీశ్‌రావు మండిపడ్డారు.

ఇంటికో యాదాద్రి లడ్డూ పంచి రాజకీయాలు చేయలేదు.. బీజేపోళ్లు ఏమన్న అంటే రామాలయం అంటారు. రాముడిని అందరం మొక్కుతాం. మనం కూడా హనుమాన్ చాలీసా చదువుతాం. బీజేపోళ్లకు వస్తదో.. రాదో తెల్వదు కానీ.. తాను హనుమాన్ చాలీసా రెండు నిమిషాల్లో చదువుతాను. హనుమాన్ చాలీసా చదవనిదే, పూజ చేయనిదే బయటకు వెళ్లాం. దేవుడు అందరివాడు. బీజేపోళ్లకు మాత్రమే దేవుడు అన్నారని అనుకుంటారు. అద్భుతమైన యాదాద్రి కట్టారు కేసీఆర్. మనం కూడా అక్షింతలు పంచినట్టు.. ఇంటికో యాదాద్రి లడ్డూ పంచి రాజకీయాలు చేయలేదు. రాజకీయాలకు దేవుళ్లను వాడుకోలేదు. బీజేపీ నాయకులు చేసింది ఏం లేదు కాబట్టి మతం పేరిట రాజకీయాలను చేస్తున్నారు. జాతీయ పార్టీలకు గులాం గిరి చేసే వాళ్లు కావాల్నా.. తెలంగాణ గళం వినిపించే వాళ్లు కావాల్నా ఆలోచించాలి అని వరంగల్ ప్రజలకు హరీశ్‌రావు సూచించారు.

# చెరువు బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు?

- **అర్థరాత్రి వెలిసిన బహుళ అంతస్తుల భవనం..**
- **అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్టు వదిలేస్తున్న అధికారులు**



**విశాలభారతి సిటీ బ్యూరో:** అక్రమనిర్మాణాలు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నాయి. చెరువుల్లో అక్రమార్కులు నియమాలను తుంగలో తొక్కి నిర్మాణం చేస్తున్నారు. చూస్తుండగానే ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటున్నాయి. దీనితో స్థానికులు అవాక్కవుతున్నారు. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలో హస్మత్ పేట బోయిన్ చెరువు కట్టకి ఆనుకొని బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.ఈ నిర్మాణాలకు అసలు అనుమతులు ఉన్నాయా? బఫర్ జోన్ లో నిర్మాణాలు ఏంటీ అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు? ఈ నిర్మాణాల విషయం తెలిసిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. హస్మత్ పేట బోయిన్ చెరువు చుట్టు పక్కల జరుగుతున్నటు వంటి నిర్మాణాలు నామ మాత్రంగా, తూతూ మంత్రంగా కూల్చి వేస్తున్న అధికారులు చేతులుదులుపుకుని జారుకుంటే అక్రమ నిర్మాణ దారులు మాత్రం శరవేగంగా బహుళ అంతస్తులు నిర్మాణం చేస్తూ తమ పని చేసుకుంటూ పోతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఉన్నటువంటి స్థానిక నాయకుల అండదండలతో జోరుగా నిర్మాణాలు సాగుతున్నాయని పెద్ద ఎత్తున ఆరోపిస్తునలు వేళ్ళువెత్తుతున్నాయి. రెండు నెలలుగా క్రితం అధికారులు బోయిన్ చెరువును నామ మాత్రంగా సందర్శించారని స్థానికుల తెలియజేశారు.అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్ట లేకా పోయారని జనం చెబుతున్నారు. కానీ ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్టీఎల్ ) నిర్మాణాలు ఆగటం లేదు, స్థానిక కార్పొరేటర్ అండదండలతో బఫర్ జోన్ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న ప్రజలు, ఇప్పటికైనా అధికారులు బఫర్ జోరులో ఉన్నటువంటి స్థలాలకు ప్రభుత్వం బోర్డ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# క్రీడలు మానసిక శరీరక ఉత్సాహాన్నిస్థాయి

- **జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**
- **కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**
- **కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**

**కొడకండ్ల,విశాలభారతి:**

కొడకండ్ల మండలం రామన్నగూడెం గ్రామంలో యువబంజారా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నరేష్ నాయక్ జ్ఞాపకార్థంగా సోమవారం క్రికెట్ టోర్నమెంట్ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు ఆడటంలో మానసిక శరీరక ఉత్సాహాన్నిస్తాయని అన్నారు. విజేతగా నిలిచిన జట్టుకు ప్రతిష్టాత్మకంమైన మంచి బహుమతి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు జిట్టబోయిన సోమన్న సోమ నరసయ్య, మసురం రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాకూబ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# కరుణాకర్ రెడ్డికి నివాళులర్పించిన పారిజాత

**చిట్యాల, విశాలభారతి:** వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గోదుమగడ్డకరుణాకర్ రెడ్డి అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మరణించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాలతో సోమవారం వారి దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిరగోని శ్రీశైలం,పాల సంగం చైర్మన్ మారగొని యాదయ్య, కాటం సత్తయ్య, గోలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెస్ బిల్లులను విడుదల చేయాలి

- **సంక్షేమ హస్టల్లలోని సమస్యలను వెంటనే పరిష్కారించాలి**
- **ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు**



**మహబూబాబాద్, విశాల భారతి**: రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ సంక్షేమ శాఖలో పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మెటిక్ చార్జీలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి బాల రాజు కి వినతిపత్రం అందజేసినారు. ఆయన మాట్లాడుతూ.. గత 9 నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వడం లేదనీ, డైట్ బిల్లులు ఇవ్వకుండా సంక్షేమ వసతి గృహాలను ఎలా నిర్వహించాలని ప్రశ్నించారు. బిల్లుల మంజూరు కేవలం తెల్ల పేపర్లలో చూసుకోవడానికే కనిపిస్తున్నాయనీ, సంక్షేమ వసతి గృహాల అధికారుల అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వని కారణంగా సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందించడానికి వసతి గృహాల అధికారుల దగ్గర డబ్బులు లేని కారణంగా రెగ్యులర్ మెనూ ఇంప్లిమెంట్ చేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయనీ, పౌష్టిక విలువలు లేని ఆహారం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం కుంటు పడుతుందన్నారు. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్నా బిల్స్ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిదర్శనం అన్నారు. 7 వేల కోట్లకు పైగా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలున్నాయనీ, విద్యా సంవత్సరం పూర్తి కావస్తోందనీ ఇప్పటికే ట్యూషన్ ఫీజులు చెల్లించని కారణంగా ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, యండి హస్మ, మహేష్, వినయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కోదండరామ్ ను కలిసిన దేవన్న నాయుడు

**వనపర్తి, విశాల భారతి:** తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరామ్ ను కొత్తకోట బైపాస్ చౌరస్తాలో వనపర్తికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉద్యమకారుడు వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన కోదండరామ్ కు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం దక్కుతుందని మండ్ల దేవన్న నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- **డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షుడు చలమల్ల కిరణ్**



**మరిపెడ, విశాలభారతి:** జర్నలిస్టులు జర్నలిజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ,మీడియా విలువలను కాపాడడానికి కృషి చేయాలని డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులు చలమల్ల కిరణ్ అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి యాదగిరి,చిమ్ముల సాయి రెడ్డి వ్యవహరించారు.ఎన్నికల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపారు.

కాగా,ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గండి విష్ణు ఉపాధ్యక్షులుగా భయ్యా నాగరాజు, మంద ప్రకాష్, సహాయ కార్యదర్శులుగా చిమ్ముల సాయిరెడ్డి, దొంతు సృజన్ కోశాధికారిగా సుధాకర్,ఈ.సీ మెంబర్లుగా వీరాంజీ , జె.వెంకటేశ్వర్లు, పత్తి ప్రభాకర్,వెంకటనారాయణ ,సంజీవ ,నవీన్, నగేష్,కోల యాకయ్య,అనీల్,మహెందర్,సర్వేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉపేందర్ ,సతీష్, సురేందర్, రమేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- **మహా పాదయాత్రను జయప్రదం చేయండి**
- **టీపీసీసీ సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్**



**మహబూబాబాద్, విశాలభారతి:** రాహుల్ గాంధీని భారత దేశపు ప్రధాన మంత్రి చేయాలని టిపిసిసి సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ప్రధాన చేయాలని అందుకు ప్రజాలందరు కృషి చేయాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 3న టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర జరుగుతుంది. ఎజెండగా రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా మహా పాదయాత్రను నిర్వహిస్తున్నారు. ఈ యొక్క మహా పాదయాత్ర ఏప్రిల్ 3 నా ఉదయం 9 గంటలకు అంబేద్కర్ సెంటర్ నుండి ప్రారంభమై అనంతరం టెంపుల్ వరకు వెళ్లి ముగించడం జరుగుతుంది. ఈ యొక్క మహా పాదయాత్రకు ఎల్ హెచ్ పి ఎస్ ఏక్ మాత్రో వ్యవస్థాపక అధ్యక్షులు వాంకడోత్ మంగీలాల్ నాయక్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అంతేకాకుండా డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ కి రాజ్యసభ సీటు కేటాయించాలని వారు కోరారు.




# కార్మికులకు అండగా కాంగ్రెస్

- **తాపీ పనివాళ్ల సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం**
- **మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డివిజన్ తాపీ పనివాళ్ల సంఘం కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి దామోదర్ రెడ్డి మాట్లాడారు. ఇంజనీర్లు ప్లాన్ మాత్రమే ఇస్తారని,వాటిని ఆచరణలోకి తెచ్చి సుందరమైన భవనాలు నిర్మించేది కార్మికులు అని, నిజమైన ఇంజనీర్లు కార్మికులే అన్నారు. గృహ యజమానుల మన్ననలు పొందేలా నాణ్యతతో కూడిన ప్రమాణాలు పాటిస్తూ భవనాలు నిర్మించాలన్నారు. కష్టపడే ప్రతి కార్మికునికి ఎల్లవేళలా సమాజంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. సంఘాలకు అతీతంగా కార్మికులందరూ కలిసికట్టుగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. తన రాజకీయ జీవితంలో కార్మికులతో అత్యంత సన్నిహిత సంబంధం కలిగి ఉన్నానని గుర్తు చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుత్తి నగేష్, ఉపాధ్యక్షులు ఇరువదిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, సహాయ కార్యదర్శి కుంచం రవి, కోశాధికారి పోలగానే భిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం

- **పోలింగ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేసి పార్లమెంట్ ఎన్నికలు విజయవంతం చేయాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్, విశాలభారతి**: జిల్లా కేంద్రంలో సోమవారం నాడు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఉప ఎన్నికల అధికారి డేవిడ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరుగుతున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పాల్గొని మాట్లాడారు. రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఉదయం (350) మంది, మధ్యాహ్నం (350) మంది పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు అర్థమయ్యే విధంగా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రాము, పిఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**తొర్రూరు, విశాలభారతి:** అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ధరావత్ దేవేందర్ (52) మృతి చెందిన ఘటన తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని దుబ్బ తండాకు చెందిన దేవేందర్ ప్రస్తుతం దంతాలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎస్ జిటి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. గత కొంతకాలం క్రితం నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందారు. అనంతరం కొంత మేరకు ఆరోగ్యం కుదుటపడగా కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకొచ్చారు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిద్దామనుకునే సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య జ్యోతితోపాటు కూతురు కుందన లు ఉన్నారు. ఏటీడీఓ బి సత్యవతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ సర్పంచ్ చాపల బాపురెడ్డి, నాయకులు ధరావత్ సోమన్న, ముదసాని సురేష్, భూక్య హేమంత్, చంటి, అశోక్, గణేష్‌లు సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సిరికొండ, విశాల భారతి:** సిరికొండ మండల కేంద్రంలోని సర్పల్లి తాండ, పెద్ద వాల్గొట్, కొండూరు, సిరికొండ, మైలారం గ్రామాలలో సిరికొండ సొసైటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ మనిటర్(నిజామాబాద్) శ్రీనివాస్ రావు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ సకాలంలో ధాన్యాన్ని కొనుకోగలు చేయాలనీ, గన్నిబాగ్స్ పూర్తి అవ్వక ముందే తెప్పించుకోవాలని, రైతులు దళారులని నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లోనే విక్రాయించాలని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్ ఏ 2203 రూపాయలని, గ్రేడ్ బి 2183 వుంది కావున రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండూరు సొసైటీ డైరెక్టర్, ఏఈఓ బాబన్న, సొసైటీ స్టాప్ నీలేష్, రాజారెడ్డి, భూపతి రెడ్డి, సీఈఓ ఆలీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

- **ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్**

**మహబూబాబాద్, విశాలభారతి**: గూడూరు పోలీస్ స్టేషన్ లో ఏ.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న చోళ్ళేటి ఇంద్రా చారి కి పదవీ విరమణ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆయనను శాలువా తో సత్కరించి మెమెంటో ను అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత 35 సంవత్సరాలుగా జిల్లా పోలీస్ శాఖలో నిజాయితీగా భాద్యతతో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ చోళ్ళేటి ఇంద్రా చారి కి అభినందనలు తెలియజేశారు. శేష జీవితాన్ని తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరంగా జీవించాలని సూచించారు. పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయటం గొప్ప వరమని అన్నారు. నిబద్ధత, బాధ్యతతో విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఏఎస్ఐ ఇంద్రా చారి, క్రమశిక్షణతో పోలీస్ శాఖకు అందించిన సేవలను, ఆయన పనితీరును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పదవీ విరమణ తర్వాత ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే తమను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, ఎస్.ఐ నగేష్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అడవి తార.. చిన్నారి తరంగిణి

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని పెనుగోలు గ్రామానికి చెందిన ఉయిక తరంగిణి అనే చిన్నారి పట్టుదలతో ఇష్టపడి చదివితే ఏదైనా సాధించగలము,ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని లెక్కచేయకుండా ముందుకు వెళ్లగలము. ఏ పరిస్థితులలోను అధరక బెదరక విజయ పతాకం ఎగురవెయ్యగలము. అసాధ్యమైనవి సుసాధ్యం చెయ్యగలము. ఇటువంటిదే ఈ చిన్నారి చిన్న విజయం అది కొండకోనల్లో ఉన్న చిన్న కుగ్రామం,కనీస సౌకర్యాలు లేని గూడెం, మండల కేంద్రానికి దూరంగా అభివృద్ధికి నోచుకోని గ్రామం పెనుగోలు.ఆ గ్రామం నుండి ఓ చిన్నారి నవోదయ సైనిక్ స్కూల్ లో సీటు సంపాదించుకుంది. సాధారణంగా ఈ పరీక్షలు చాలామంది పిల్లలు రాస్తుంటారు కాని కొందరికే సీటు వస్తుండటం మనకు తెలుసు,కానీ పెనుగోలుకు చెందిన ఉయిక రమేష్, రాంబాయిల కుమార్తె తరంగిణి మాత్రం తమ స్థితిగతులు మారాలంటే విద్యతోనే మార్పు సాధ్యమని భావించి పట్టుదలతో చదివి మొదటి సారి నవోదయ పరీక్ష రాయగానే సీటు సంపాధించుకుంది.

తరంగిణి ప్రస్తుతం వాజేడు మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది.ఈ క్రమంలోనే తరంగిణి సైనిక్ స్కూల్ లోను అటు నవోదయాలోనూ సీటు సాధించడంతో తనకు విద్య నేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు తరంగిణిని, తన తల్లిదండ్రులను అభినందించారు.



# ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలి

**భీమదేవరపల్లి, విశాల భారతి**:పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు కష్టపడి పండించిన పంట ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర రాక కొన్ని చోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీరు అందక పంట పొలాలు ఎండు ముఖం పట్టాయని అన్నారు. వెంటనే నష్ట పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని వారు డిమాండ్ చేశారు. అట్లాగే వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 500 బోనస్ ప్రకటించాలని తరువు పేరుతో క్వింటాకు 4,6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, శ్రీరామోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ సీటు సాధించిన గుర్తూరు వాసి



**తొర్రూరు, విశాలభారతి:** మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన పంజాల హిమబిందు అనే విద్యార్థి నవోదయ విద్యాలయంలో సీటు సాధించింది. పంజాల బుచ్చి రాములు, అరుణ దంపతుల సంతానమైన హిమబిందు తొర్రూరులోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది. తండ్రి ఆటో డ్రైవర్ కాగా తల్లి గృహిణి. ఆరవ తరగతిలో ప్రవేశాలకై జవహర్ నవోదయ విద్యాలయ సంస్థ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించింది. జేఎన్ వీ లో సీటు సాధిస్తే ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు సీబీఎస్ఈ సిలబస్ లో ఉచిత విద్య అందనుంది. ప్రతిభ ప్రాతిపదికన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం సీట్లు సాధించగా దానిలో హిమబిందు సీటు సాధించింది. పేదింటి బిడ్డ ప్రతిష్టాత్మక నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం పట్ల గుర్తూరు గ్రామవాసులు, పాఠశాల ఉపాధ్యాయులు వర్షం వ్యక్తం చేశారు.



# నల్గొండ పార్లమెంటు సన్నాహక సమావేశం

- **మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్**

**గరిడేపల్లి, విశాలభారతి:** నల్గొండ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం సన్నాహక సమావేశానికి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగుగులోతు కృష్ణా నాయక్ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు నల్గొండ బయలుదేరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కంచర్ల కృష్ణారెడ్డి విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులైపని చేయాలని కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ వాయిదా

**వనపర్తి, విశాల భారతి::** ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ వాయిదా వేయాలంటూ జిల్లా కలెక్టర్ కు ఈసీ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో కౌంటింగ్ చేయవద్దంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వాయిదా వేసినట్లు ఎలక్షన్ కమిషన్ వెల్లడించింది. తిరిగి జూన్ 2న ఎన్నికల కౌంటింగ్ తో పాటు పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ పూరైన తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ చేసుకోవాలంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాల జారీ చేసి వెల్లడించింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
5
మంగళవారం,
02.04. 2023
హైదరాబాద్



# వడదెబ్బ నివారణపై అవగాహన

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సోమవారం గ్రామస్తులకు డాక్టర్ రుబీనా సూచనలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ 40 డిగ్రీల కంటే ఎక్కువ ఎండ తీవ్రతకు లోనైతే వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు చల్లని నీరు, పదార్థాలు ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరి నీరు, ఓఆర్ఎస్, తీసుకుంటే శరీరానికి సమతుల్యం పాటించినట్లు అవుతుంది అన్నారు. అత్యవసరమైతే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్, స్వామి, శ్యామల, స్వరూప, స్వరూప రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు పారదర్శకంగా ఉండాలి

- **జిల్లాలో మొదటి రోజు శిక్షణకు 1188 మంది హాజరు**
- **శిక్షణకు హాజరు కానీ సిబ్బంది రెండో రోజు శిక్షణలో తప్పక పాల్గొనాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో ఎన్నికల విధులు, బాధ్యతలు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. సోమవారం సూర్యాపేట సెగ్మెంట్ సంబంధించిన పి.ఓ, ఏ.పి.ఓ లకు స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ లో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన శిక్షణా తరగతుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది విధులు, బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈవిఎం యంత్రాల పనితీరు పై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో పి.ఓ, ఏ.పి.ఓ లకు ఎన్నికల రోజున నిర్వహించే విదివిధానాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటలో పాల్గొన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పి.ఓ, ఏ.పి.ఓ లు పోలింగ్ కేంద్రాల్లో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా పారదర్శకంగా జరిగేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట ఆర్.డి ఓ వేణు మాధవ్, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, డిఏఓ జి. శ్రీధర్ రేడ్డి ,ఎన్నిక సిబ్బంది మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.




# ఓటు ఆవశ్యకత పై అవగాహన పెంచాలి

**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ నుండి సద్దల చెరువు వరకు 5 కె రన్ ని పెద్ద ఎత్తున నిర్వహించనైనది. శంకర్ విలాస్ సెంటర్ వద్ద మానవ హారం నిర్వహించి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు .ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతి ఒక్కరు ఓటు వేయాలి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని, ప్రలోభాలకు లొంగ వద్దని నిర్భయంగా ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి జిల్లా విద్య శాఖ అధికారి అశోక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని పార బాయిల్డ్ రైస్ మిల్లు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం జనరల్ మేనేజర్ ఎం.రామిరెడ్డి సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకం రూ. 2,203, ఇతర రకం రూ.2183 ఉన్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి ఎండి అఫ్జల్ పాషా, సహాయ వ్యవసాయ అధికారులు కమలహాసన్, ప్రశాంత్, సంఘం మిల్లు మేనేజర్ అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇన్చార్జిల నియామకం

**వనపర్తి, విశాల భారతి:**బిజెపి జిల్లా కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రెండు మున్సిపాలిటీలు ఏడు మండలాలకు నూతన మండల ఇన్చార్జిలను నియమించడం జరిగింది.

**నూతనంగా ఎన్నికైన బిజెపి ఇన్చార్జిలు వీరే...**

1.వనపర్తి మున్సిపాలిటీ, బి.శ్రీశైలం,
ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి.
2.వనపర్తి రూరల్ మండలం. పెద్దిరాజు, జిల్లా అధికార ప్రతినిధి & జిల్లా మీడియా ఇన్చార్జి
3.పెబ్బేరు మున్సిపాలిటీ,
సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
4.పెబ్బేర్ రూరల్ మండలం
అక్కల రామన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి.
5.శ్రీరంగాపూర్ మండలం
ఏ.సీతారాములు, జిల్లా ఉపాధ్యక్షులు .
6.ఖిల్లా ఘనపూర్ మండలం
డి.నారాయణ,జిల్లా అధ్యక్షులు. సహ ఇంచార్జ్ కదిరే మధు యూమర్చ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
7.పెద్దమందడి మండలం
చిత్తారి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి. 8.గోపాల్ పేట మండలం ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు
9.రేవల్లి మండలం శ్రీనివాస్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్.

ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ నూతనంగా మండల ఇన్చార్జిలుగా నియమితులైన నాయకులందరూ వెంటనే వారికి కేటాయించిన మండలాల అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ పోలింగ్ బూత్ కమిటీల పరిశీలన ప్రారంభించాలని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా క్రియాశీలకంగా లేని బూత్ అధ్యక్షుడు, కార్యవర్గాలను వెంటనే మార్చాలని, బూత్ లెవల్ ఏజెంట్ నియామక ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. మండలాలలో భారతీయ జనతా పార్టీకి మెజారిటీ వచ్చే దిశగా కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.



# రాజుపేటను సింగరేణి నిర్వాసిత గ్రామంగా గుర్తించాలి

- **సీనియర్ అసిస్టెంట్ కి వినతిపత్రం అందజేత**

**మణుగూరు, విశాలభారతి :** రాజుపేట గ్రామాన్ని సింగరేణి నిర్వాసిత గ్రామంగా గుర్తించాలని సిఐటియు జిల్లా నాయకులు సత్ర పల్లి సాంబశివరావు అన్నారు.

మణుగూరు మున్సిపాలిటీ రాజుపేట గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం. భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి సోమవారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ రాజుపేట గ్రామం మణుగూరులో గత 40 సంవత్సరాలు నుంచి ఉంటుందని, ఆ గ్రామానికి మణుగూరు ఓసి ఏర్పాటైన దగ్గర నుండి ఆ గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతూ ఉన్నారని అన్నారు. బ్లాస్టింగ్ సమయంలో నివాస భవనాలు రేకుల ఇల్లు గోడలు పగిలిపోవడం, దుమ్ము ధూళితో గ్రామ ప్రజల అనారోగ్య పాలవుతున్నారని అయన తెలిపారు. కార్యక్రమంలో భూ నిర్వాసిత కమిటీ సభ్యులు శాంతిసక్రు, కృష్ణ శివ, సిపిఎం ఆఫీస్ కార్యదర్శి. నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

- **చెప్యాల ప్రకాష్**

**భీమదేవరపల్లి, విశాల భారతి:**ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లనే బ్యాంకింగ్ వ్యవస్థ మొదలైందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ కూడా కాని గాంధీ దేశ ఆర్థిక వ్యవస్థకు చెందిన కరెన్సీ నోట్ల మీద గాంధీ ముఖచిత్రమును ముద్రించడానికి ఎలా అర్హుడు అయ్యాడని విమర్శించాడు. తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ని ముద్రించాలని



డిమాండ్ చేశారు.



# భ్రమరాంబ మల్లయ్య స్వామి ఉత్సవాలు

- **ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం**

**కల్వకుర్తి, విశాల భారతి:**కల్వకుర్తి మండలం జిలేళ్ళ గ్రామములో ఈ నెల 03వ తేదీన భ్రమరాంబ మల్లయ్య స్వామి కళ్యాణం సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ రాములు, తెలంగాణ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారికి కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు జిలేళ్ళ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, జిలేళ్ళ కురుమ సంఘం నాయకులు చిక్కొండ ఆంజనేయులు, చిక్కొండ నాగరాజు, ఆధ్వర్యంలో సోమవారం వారిని కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల రమేష్, గుమ్మ కొండ విష్ణు, బిజెపియువ నాయకులు నాప శివ, కొప్పుల శివ, చిక్కొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి దేవాలయంలో నాతరి స్వామి

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి మండల్ బుధాఖుర్దు గ్రామపంచాయతీలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజ, శిఖర, మంత్ర మూర్తి స్థిర ప్రతిష్ట యాగ మహోత్సవానికి టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి హాజరయ్యారు. వారికి ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తొంగల మల్లయ్య , నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి , కాంగ్రెస్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వాహనాల కొనుగోలులో అవినీతి

- **బెల్లంపల్లి సిడిఎంఏకు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్లు**

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి మున్సిపాలిటీలో వాహనాల కొనుగోలులో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తూ పట్టణ కౌన్సిలర్లు సిడిఎంఏకు ఫిర్యాదు చేశారు. నాసిరకం వాహనాలను కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహించారు. ఏ ఈ, డి ఈ, అధికారులు రాజకీయ అండదండలతో బదిలీ కాకుండా ఉంటున్నారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు గోదావరి నుంచి మంచినీటిని అందించాలని కోరారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలను, ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని, జరిగిన అవినీతిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వివిధ వార్డుల నుండి 20 మంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.




# సమీకృత వ్యవసాయ పద్ధతులను పాటించాలి

**బోయినపల్లి, విశాల భారతి:**హర్గున్ ఆగ్రో ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయిన్ పల్లి మండలంలోని నీళ్లపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టం పైన సమీకృత వ్యవసాయ పద్ధతుల పైన మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిసోర్స్ పర్సన్ టి శ్రావ్య, మనిషా హాజరైనారు. ఈ సందర్భంగా శ్రావ్య మాట్లాడుతూ నేటి సమాజంలో వ్యవసాయంలో సమీకృత వ్యవసాయం చేయడం ద్వారా మహిళా రైతులు ఆర్థికంగా లాభాలు చేకూరేలా ఉంటాయని చెప్పారు. దీనిలో ఫిష్ కల్చర్, డైరీ డెవలప్మెంట్ పౌల్ట్రీ మేనేజ్మెంట్ వీటితోపాటు చీప్ అండ్ గోట్ మేనేజ్మెంట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయంలో మహిళా రైతులకు ప్రముఖ పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. వీరితో పాటు జన వికాస కోఆర్డినేటర్ రాజు, 50మంది మహిళా రైతులు పాల్గొన్నారు. వీరికి శిక్షణ తర్వాత ట్రైనింగ్ కిట్స్ ను అందించడం జరుగుతుందన్నారు



# చలివేంద్రం ఏర్పాటు

**మందమర్రి టౌన్, విశాల భారతి:**మందమర్రి పట్టణంలో మార్కెట్ ఏరియాలోని సింగరేణి పాఠశాల మైదానం ఎదుట ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదరించు సేవా సమితి వ్యవస్థాపకులు కాంపాటి మురళి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప సేవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కూడా సామాజిక బాధ్యతగా గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించాలని వారు కోరారు. రాష్ట్రంలో విపరీతమైన ఎండలు, వేడి గాలులు సైతం పెరగడంతో సామాన్య ప్రజలకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ద్వారా పాదచారులకు, ఆటో రిక్షా వారికీ విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకి ఈ చలివేంద్రం ద్వారా దాహర్తి తీరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధరించు సేవాసమితి వ్యవస్థాపకులు కాంపాటి మురళి, వరద రాబర్ట్, రమేష్, చిన్నప్ప, కరుణాకర్, జూస్ప, ప్రకాష్, సేవా సభ్యులు తదితరులు పాల్గోన్నారు.




# బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కు సన్మానం

**ఆర్మూర్, విశాల భారతి:**నిజామాబాద్, ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన జగన్మోహన్ గౌడ్, తెడ్డు నర్సయ్య లను సోమవారం న్యాయవాది సాయి కృష్ణ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ల అభివృద్ధికి పాటుపడాలని న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తూ న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచాలని కోరారు, అదేవిధంగా కేసులను త్వరగా పూర్తిచేయడం న్యాయమూర్తుల సహాయాన్ని అర్జించి న్యాయవాదులకు పెద్దపీటవేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాది మామిడి విక్రం రెడ్డి, కోశాధికారి దిలీప్, పిల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ శ్రావణ్ ఫంక్షన్ హాల్ లో వివాహ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఉమ్మెడ మాజీ ఎంపీటీసీ దూడ. వెంకటేష్, సుశీల కుమారుడు నితీష్ కుమార్ ఉమ వివాహానికి రాజకీయ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. హాజరైన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మనాల మోహన్ రెడ్డి, కార్పొరేషన్ల చైర్మన్లు, ఈరవత్రి అనిల్, సుంకెటా అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, ఆకుల లలిత, నిజామాబాద్



మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

- **తక్షణ ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలి**

**నూతనకల్, విశాలభారతి:** గీతా కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని మిరియాల లో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన బింగి లింగయ్య వృత్తిరీత్యా గీతా కార్మికుడు దినసరి చర్యలో భాగంగా తాడు చెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడనీ తెలిపారు. చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చేర్చామని బాధితుడి వెన్నుముక విరిగి పరిస్థితి విషమించడంతో మరో ప్రవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు .తీవ్ర గాయాల పాలై వెన్నుముక విరిగి శాశ్వతంగా వికలాంగుడు అయ్యే అవకాశం ఉన్నది అని బాధిత లింగయ్య కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉప అధ్యక్షుడు బిక్కి బుచ్చయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## వ్యవసాయ గోదాంలో చెలరేగిన మంటలు

■ కాలి బూడిదైనా వరి ధాన్యం, గన్ని బ్యాగులు

**వనపర్తి, విశాల భారతి:**వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ గోదాంలో భారీగా మంటలు చెలరేగాయి. మార్కెట్ గోదాంలో భారీ స్థాయిలో మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో నిల్వ ఉన్న సీఎంఆర్ రైస్, గన్ని బ్యాగులు మంటల్లో కాలి బూడిదయ్యాయి. వీటి విలువ దాదాపు రూ. 15 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సంఘటన స్థలానికి భారీ స్థాయిలో ప్రజలు, ప్రజాప్రతిథులు, మండల రెవెన్యూ అధికారి లక్ష్మి, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, సివిల్ సప్లై అధికారులు పరిశీలించారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా అదన కలెక్టర్ నాగేష్ సంఘన స్థలాన్ని పరిశీలించి , మార్కెట్ గోదాంలో నిల్వ ఉన్న సీఎంఅర్ రైస్ పై అధికరణం అడిగి తెలుసుకున్నారు.

## గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండి



**మందమర్రి టౌన్, విశాల భారతి**:రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాక వెంకటస్వామి మనుమడు పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాదిగ జన సంక్షేమ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుంగపిండి విజయ్ కుమార్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న గడ్డం వంశీకృష్ణ తాత మాజీ కేంద్రమంత్రి, కాకా నా వెంకటస్వామి ఆశయాలు నెరవేర్చటానికి, చిన్న తరహా, మధ్యతరగతి ప్రజల జీవితాలలో వెలుగులు నింపటానికి, కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో, నిస్వార్థంగా సేవ చేయాలనే ఒక లక్ష్యంతో ఎన్నికల బరిలో నిలిచారని తెలిపారు. వంశీకృష్ణ తండ్రి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సైతం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేశారని, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన ఎంతగానో పాటుపడ్డారని గుర్తు చేశారు. అందువల్ల బరిలో నిలిచిన గడ్డం వంశీ కృష్ణను నియోజకవర్గ ప్రజలు ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజయ్ కోరారు.



## నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**పాలకీడు, విశాలభారతి:** మండలం కేంద్రంలోని కృష్ణా నదిపై గుండెబోయిన గూడెం వద్ద రూ.118.70 కోట్ల అంచనాతో నిర్మాణం చేపడుతున్న ఎత్తిపోతల పథకం పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పరిశీలించారు. జాన్ పహాడ్ మేజర్ చివరి భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులు గత కొంతకాలంగా నిలిచిపోయాయి.ఈ పథకం పూర్తయితే తాగు, సాగునీరు అంది ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయని. స్థానిక నాయకులు, రైతుల విజ్ఞప్తితో రాష్ట్ర భారీ నీటిపారుదల. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,గుండెబోయిన గూడెం వద్ద ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు స్థానిక నాయకులు తెలిపారు.ఈ నేపథ్యంలో పథకం యొక్క ఉద్దేశాన్ని అంచనా విలువను డిఈ వారికి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఎత్తిపోతల పథకం నిర్మాణ ప్రదేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని తీసుకొచ్చి స్థానిక రైతులతో కలిసి చర్చించి మరికొన్ని గ్రామాలకు ఈ పథకం చేకూరేలా మంత్రిని కలిసి చర్చిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## జ్వరం లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి

■ డాక్టర్ దుర్గా భవాని

**పినపాక, విశాలభారతి :** జ్వరం లక్షణాలు కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల జ్వర పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారిణి డాక్టర్ దుర్గాభవాని తెలియజేశారు. సోమవారం పినపాక మండలం చింతల బయ్యారం గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వర పీడితులకు రక్త పూతలను సేకరించి చిరు వ్యాధులకు మందులను అందజేశారు. అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామస్థులకు వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రి లో చేయించుకున్న టెస్టులలో డెంగ్యూ కేసులు వచ్చాయని సమాచారం రావడంతో ఇంటింటి జర సర్వే చేశామని తెలియజేశారు. చింతల బయ్యారంలో 53 గృహాలను సందర్శించి 126 మంది మందిని పరీక్షించి 31 మంది నుండి రక్త పరీక్షలు నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్ హెచ్పి. సుష్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వడదెబ్బ నుంచి రక్షించుకుందాం

■ పోస్టర్ విడుదల



**వనపర్తి, విశాల భారతి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు నిర్వహించిన సమావేశంలో వడదెబ్బ తగలకుండా చేపట్టవలసిన చర్యల గురించి, ప్రణాళిక గురించి పలు సూచనలు చేయడం జరిగింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు ఓఆర్ఎస్ పాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్స్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందన్ లాల్ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీ జయచంద్ర మోహన్ , ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీ అల్లే శ్రీనివాసులు , ప్రోగ్రాం అధికారులు డా.పరిమళ , డా. జోషి పాల్గొన్నారు.

## బీజేపీని ఓడించాలి

■ అరెస్టులతో బెదిరించడం బిజెపికి అలవాటే
■ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**చిట్యాల, విశాలభారతి:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపిని ఓడించి వామపక్ష లౌకిక శక్తుల్ని గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో సోమవారం సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు, ప్రజలను చైతన్యం చేయడం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ ఒకటి నుండి జూన్ 1 వరకు సభలు, సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ఒకే దేశం ,ఒకే నాయకుడు, ఒకే పార్టీ అనే నినాదంతో హిట్లర్ విధానాలను మోడీ అమలు చేస్తున్నారని అన్నారు. వామపక్షాల మద్దతుతో 2005లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు 4శాతం కేటాయిస్తే దీనిని ఇప్పుడు మోడీ ప్రభుత్వం 1.5శాతం కు తగ్గించడం యంత్రాలతో పనులు చేయించడం ద్వారా పనులు లేక గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులు తమ ప్రాంతాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మికుల పట్ల సిఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కేరళ ప్రభుత్వం ఇచ్చినట్లుగా రోజుకు




600 రూపాయల కూలి రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలని సూచించారు.ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ లను జైలులో పెట్టడం, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు మీద కేసు పెట్టడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, కార్యదర్శి నారీ ఐలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రవి నాయక్, సరోజన, రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి,జిల్లా నాయకులు చింతపల్లి లూర్థు మారయ్య, బొడ్డు బాల సైదులు ,కల్లూరి కుమారస్వామి,అలివేలు, దండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కళాకారునికి ఘన నివాళి

■ నివాళి అర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**మరిపెడ, విశాలభారతి**: మండలంలోని గుండెపుడి గ్రామంలో బింగి దేవయ్య అనే కళాకారుడు బిర్ఎస్ పార్టీ నాయకుడు ఆరోగ్య సమస్యల రీత్యా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మృతుడి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బింగి దేవయ్య మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు. గాయకుడు కళాకారుడు పార్టీకి బలంగా పనిచేసిన వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. అలాంటి వ్యక్తులు గ్రామాలలో అరుదుగా ఉంటారు ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో అంతా ప్రజలు మారిపోయి సిటీ కల్చర్ కి అలవాటు పడుతున్నారు కానీ ఆయన మాత్రం తెల్లచొక్కా పంచకట్టులో ఒక పెద్ద మనిషి లాగా మనకు తెలియని విషయాలు కూడా తెలియజేస్తూ రజకారులను ఎలా ఎదిరించాము ఎలా తెలంగాణ సాధించుకున్నాము. ఇలాంటి విషయాలు చెప్పేవారు అలాంటి మనకు తెలియని విషయాలు కూడా ఓపికగా చెప్పేవారు ఈ రోజుల్లో చాలా తక్కువగానే ఉన్నారు. కానీ బింగి దేవయ్య మాత్రం అచ్చమైన పల్లెటూరు వ్యక్తి లాగా ఉంటారు ఆయన భాష కానీ యాసకాని కట్టు కానీ బొట్టు కానీ ప్రతి ఒక్కటి అన్ని కలగలిపిన ఒక పెద్ద మనిషి లాగ ఉంటారు పాత విషయాలన్నీ ప్రజలకు తెలియజేస్తూ ఒక కళాకారుడి లా ఉంటాడు ఇలాంటి వ్యక్తులు మళ్లీ అరుదుగా పుడతారు అని బాధను వ్యక్తం చేశారు.



## రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

■ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి ,విశాలభారతి:**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి నియోజకవర్గంలోని పరిధిలో బాలాజీ నగర్, కెపిహెచ్బి డివిజన్లోని వివిధ పార్కుల్లో వాకర్స్ తో కలసి ఆత్మీయ సమ్మేళనం లో పలువురు స్థానిక నాయకులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ రాగిడి లక్ష్మారెడ్డిని మల్కాజ్గిరి ఎంపీ గా గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వం లో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గానికి అనేక నిధులు మంజూరు చేసి ఎంతో అభివృద్ధి చేశారని, చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనబడుతున్న అభివృద్ధికి ప్రజలు ప్రజలు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పట్టం కట్టారని కోరారు. అందువల్ల చేసిన మేలుకు కృతజ్ఞతగా మనం తిరిగి అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజకవ ర్గం నుంచి రాగిడి లక్ష్మారెడ్డి ని పార్లమెంటుకు పంపుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పగుడాల శిరీషా బాబురావు, మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**వనపర్తి, విశాల భారతి::**శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా ఎస్పీ కే.రక్షితమూర్తి అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. జిల్లా నలుమూలల పరస్పర గొడవలు 01, భూ తగాదా ఫిర్యాదులు 03 వచ్చినట్లు ఆమె వెల్లడించింది.



## ఆదరించి ఆశీర్వదించండి

■ ఈటల రాజేందర్

**ఎల్బీ నగర్,విశాలభారతి:** మల్కాజ్గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.డి రెడ్డి గార్డెన్స్ నుంచి నందనవనం చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుండి నన్ను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి వనపల్లి శ్రీనివాస్ రెడ్డి , డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండల కేంద్రంలోని పోతునూరు గ్రామ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ మంజుల బాలయ్య సోమవారం ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో లో చేరారు. వీరిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద వాల్గాట్ నర్సారెడ్డి, ఎర్రన్న, ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

■ బాలానగర్ ఏసిపి హనుమంతరావు

**కూకట్ పల్లి, విశాలభారతి:**వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు బాలానగర్ డివిజన్ పారిశ్రామిక ప్రాంతంలోని కెమికల్ ఫ్యాక్టరీల యజమానులందరితో, బాలానగర్ పోలీస్ స్టేషన్ ఏసిపి హనుమంతరావు, ఎస్‌హెచ్ఓ జీడిమెట్ల, ఎస్‌హెచ్ఓ బాలానగర్, సనత్ నగర్, జీడిమెట్ల ఫైర్ ఇన్‌స్పెక్టర్ల తో కలిసి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ఫైర్ సేఫ్టీ చర్యలు, అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవలసిన చర్యలను ఏసిపి పారిశ్రామిక యాజమాన్యాలకు చూచించారు. ముఖ్యంగా పరిశ్రమ గోడౌన్, భవనం వద్ద వివిధ రకాల అగ్ని ప్రమాదాలు అగ్నిమాపక యంత్రాలు అమర్చాలని, సంఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ మరియు ఇతర అత్యవసర సేవలకు తెలియపరచాలని, ప్రమాదాల సమయంలో మానవ మరియు ఆస్తి నష్టాన్ని నివారించడానికి తీసుకోవలసిన చర్యలు. శిక్షణ తీసుకోవాలని, విద్యుత్ భద్రత, స్ప్రింక్లర్ సిస్టమ్స్, కెమికల్ స్పిల్ రెస్పాన్స్, రిస్క్ అసెస్‌మెంట్, ఫైర్ డిటెక్షన్ మరియు అలారం సిస్టమ్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్, ఇన్‌స్పెక్షన్ మరియు మెయింటెనెన్స్ మొదలైన వాటి గురించి కెమికల్ కంపెనీల మధ్య అవగాహన కల్పించామన్నారు. అగ్నిమాపక శాఖ సూచించిన నియమ నిబంధనలను పారిశ్రామిక యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన ఆదేశించారు.





## బాక్సింగ్ పోటీల్లో రమేష్ స్వప్నిల్ సత్తా

■ సత్కరించిన ఓయూ విద్యార్థులు
■ జాతీయ స్థాయిలో తెలంగాణకు తొలి సిల్వర్ మెడల్

**సికింద్రాబాద్, విశాలభారతి:**మార్చి 18 నుండి 25 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో నోయిడలో బాక్సింగ్ పెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన 3వ,సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ లో తార్నాక డివిజన్ విజయపురి కాలనీకి చెందిన కుమ్మరి రమేష్ స్వప్నిల్ సబ్ జునియర్ అండర్ 14సం, 40 43 కెజిల బాలుర విభాగంలో స్విల్వర్ మెడల్ సాధించారు. ఈ విభాగంలో తెలంగాణ రాష్ట్రం లో స్విలర్ మోడల్ సాధించిన మెదటి వ్యక్తి స్వప్నిల్ మెదటి వ్యక్తి కావడం విశేషం. స్వప్నిల్ నాచారం లోని సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ లో ప్రస్తుతం 8వ,తరగతి అభ్యశిస్తున్నారు. తన తల్లిదండ్రులకు మరియు ఐవిఆర్ బాక్సింగ్ అకాడమీ వారి సహకారంతోనే ఈ మెడల్ సాధించినట్లు అయిన తెలిపారు. సోమవారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో రమేష్ స్వప్నిల్ ను ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో మరిన్ని బాక్సింగ్ పోటీల్లో పాల్గొని విజయం సాధించలని ఓయూ విద్యార్థులు రమేష్ స్వప్నిల్ కు సూచించారు.గతంలో స్వప్నిల్ రాష్ట్ర స్థాయిలో 2 , హైదరాబాద్ జిల్లా స్థాయిలో 2 గోల్డ్ మోడల్స్ ను అండర్ 14 విభాగం సాధించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ఆయన్ను ప్రశంసించారు. న్యాయవాది డా. సౌడ నవీన్, సునీల్ శెట్టి, నిరాడి సునీల్, డా.సుదర్శన్, క్రాంతి, విజయ్ ,జంగయ్య, మిథున్, కుమ్మరి వెంకట్, సైదులు పాల్గొన్నారు.



# మెగాస్టార్ చిరంజీవి మెచ్చిన 'టిల్లు స్క్వేర్' చిత్రం

పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. సామాన్యుడిగా సినీ పరిశ్రమలో అడుగుపెట్టి, ఎన్నో అద్భుతమైన విజయాలను అందుకొని, భారతదేశంలోనే అగ్ర నటుల్లో ఒకరిగా ఎదిగారు. అలాంటి చిరంజీవి చేత ప్రశంసలు అందుకోవడం అంటే, యువ ఫిల్మ్ మేకర్స్ కి అవార్డు గెలుచుకోవడం లాంటిది. ఇప్పుడు 'టిల్లు స్క్వేర్' చిత్రం బృందం ఆ ఘనతను సాధించింది. 2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్ గా రూపొందిన చిత్రం 'టిల్లు స్క్వేర్'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. భారీ అంచనాలతో 'టిల్లు స్క్వేర్' సినిమా మార్చి 29వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తూ మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తూ సంచలనాలు సృష్టిస్తోంది. కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.68 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టిన 'టిల్లు స్క్వేర్' చిత్రం.. రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. ఈ క్రమంలో తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన మెగాస్టార్ చిరంజీవి.. చిత్ర బృందాన్ని తన నివాసానికి పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించడం విశేషం. యువ ప్రతిభను ప్రోత్సహించడంలో చిరంజీవి ఎప్పుడూ ముందుంటారు. ఇప్పుడు ఆయన విలువైన సమయాన్ని 'టిల్లు స్క్వేర్' కోసం కేటాయించారు. 'డీజే టిల్లు' తనకు బాగా నచ్చిన చిత్రమని, ఇప్పుడు 'టిల్లు స్క్వేర్' కూడా ఎంతగానో నచ్చిందని చెప్పిన చిరంజీవి, చిత్ర బృందంపై ప్రశంసలు కురిపించారు. "డీజే టిల్లు నాకు బాగా నచ్చిన సినిమా. ఆ సినిమా చూసి ముచ్చటేసి, సిద్ధుని ఇంటికి పిలిపించుకొని అభినందించాను. సిద్ధుని ఇంట్లో అందరూ ఇష్టపడతారు. ఇప్పుడు సిద్ధు 'టిల్లు స్క్వేర్'తో మళ్ళీ మన ముందుకు వచ్చాడు. తాజాగా ఈ సినిమాను నేను చూశాను. అద్భుతం.. నాకు చాలా నచ్చింది ఈ సినిమా. మొదటి సినిమా హిట్ అయ్యి, దానికి సీక్వెల్ చేస్తే ప్రేక్షకుల్లో అంచనాలు ఉంటాయి. ఆ అంచనాలను అందుకోవడం అంత తేలికైన విషయం కాదు. కానీ సిద్ధు, దర్శకుడు మల్లిక్ రామ్, నిర్మాత నాగవంశీ మరియు మిగతా టీం అంతా కలిసి ప్రేక్షకులు మెచ్చేలా సీక్వెల్ ని అందించడంలో విజయం సాధించారు. ఈ సినిమా యువతని దృష్టిలో పెట్టుకొని తీసిన అని కొందరు అంటున్నారు. కానీ ఇది అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే సినిమా. నేను ఈ సినిమా చూసి చాలా ఎంజాయ్ చేశాను. మీరు కూడా ఈ సినిమాకి ఎంజాయ్ చేయండి." అంటూ చిరంజీవి చెప్పిన మాటలు చిత్ర బృందాన్ని ఉత్సాహంలో నింపాయి.

# ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ సెలబ్రేట్ చేసుకునేలా ఫ్యామిలీ స్టార్




స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న "ఫ్యామిలీ స్టార్" సినిమా మరో నాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. "ఫ్యామిలీ స్టార్" సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ - ఫ్యామిలీ స్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్ గా కనిపిస్తోంది. పాటలు, ట్రైలర్ మీరు చూశారు మీ అందరికీ నచ్చింది. అందుకే మీలోనూ ఆ హ్యాపీనెస్ కనిపిస్తోంది. పరశురామ్ ఈ కథ చెప్పగానే అందులోని పాయింట్ నన్ను ఎగ్జైట్ చేసింది. స్టోరీని డెవలప్ చేశాక మేమంతా ఇంప్రెస్ అయ్యాం. విజయ్, పరశురామ్ కలిసి గీత గోవిందం లాంటి బ్లాక్ బస్టర్ చేశారు. ఈ సినిమా కూడా వాళ్ల కాంబినేషన్ లో సక్సెస్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. విజయ్ హీరోగా మా సంస్థలో ఓ భారీ పాన్ ఇండియా మూవీ ఉంటుంది. దానికి స్క్రిప్ట్ రెడీ అయ్యింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కు టైమ్ పట్టేలా ఉంది. అదంతా పూర్తయ్యాక ఆ మూవీ తప్పకుండా సెట్స్ మీదకు తీసుకెళ్తాం. విజయ్ ప్రొడ్యూసర్స్ గురించి ఆలోచించే హీరో. అందుకే అతనితో మరో రెండు సినిమాలు చేయబోతున్నా. అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - మనకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి నేనున్నా అని ధైర్యం చెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్. మా కుటుంబంలో మా నాన్న ఫ్యామిలీ స్టార్. డైరెక్టర్ పరశురామ్ ఈ కథ చెప్పినప్పుడు ఆయన లైఫ్ లోని అనుభవాలను ఊహించుకుంటూ చెప్పాడు. కథ వింటున్నప్పుడు మాత్రం నాకు మా నాన్న గుర్తొచ్చాడు. ఫ్యామిలీ కోసం ఆయన పడిన తపన గుర్తుకువచ్చింది. అందుకే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ కు గోవర్థన్ అనే పేరు పెట్టమని చెప్పాను. ఎందుకంటే ఆ పేరు పెట్టుకున్న తర్వాత ఎమోషన్స్ పలికించడం సులువు అవుతుంది. ఆయన ఎలా ఫ్యామిలీ కోసం పనిచేసేవారో గుర్తుకువస్తుంటుంది. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ రిలీజ్ అవుతోంది. ఏప్రిల్ 8న నాన్న బర్త్ డే. ఈ సినిమా విషయంలో ఆయన గర్వపడతారని ఆశిస్తున్నా. ఏప్రిల్ 5న రాజు గారు దిల్ రాజు అయ్యారు. ఈ సినిమాకు నాకు పేరొస్తే ఆ క్రెడిట్ పరశురామ్ కు ఇస్తా. ఆయన ఒక యూనిక్ రైటర్. గోవర్థన్, ఇందూ క్యారెక్టర్ లకు సూపర్బ్ గా రాశాడు. మీరంతా ఫ్యామిలీ స్టార్ ను థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు.




# తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ 'ఆరిజిన్ డే'

తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్(TeluguDMF) నిర్వహించిన డిజిటల్ క్రియేటర్స్ మీట్ 'ఆరిజిన్ డే' #ORIGINDAY, డిజిటల్ రంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలవడమే కాకుండా, అపూర్వమైన మైలురాళ్లను కూడా నెలకొల్పింది. హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి నోవోటెల్‌లో జరిగిన ఈ వేడుకకు 700 మందికి పైగా డిజిటల్ క్రియేటర్‌లు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్‌లు హాజరయ్యారు. ఎంతో వైభవంగా జరిగిన ఈ వేడుక, డిజిటల్ క్రియేటర్ కమ్యూనిటీ యొక్క బలం మరియు చైతన్యాన్ని ప్రదర్శిస్తూ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సమావేశంగా నిలిచింది. ఈ వేడుకలో ఒక అద్భుతం ఆవిష్కృతమైంది. డైనమిక్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ మరియు లెజెండరీ నటుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి మధ్య జరిగిన ఇంటర్వ్యూ ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించింది. భారతీయ సినీ రంగంలో అత్యంత ప్రభావవంతమైన ఇద్దరు వ్యక్తుల మధ్య, ఎటువంటి దాపరికం లేకుండా హృదయపు లోతులలోనుంచి వచ్చిన మాటలతో జరిగిన ఈ చర్చ, తరాల సినిమా మరియు డిజిటల్ కంటెంట్ సృష్టికి వారధిగా నిలిచింది. ఈ చారిత్రాత్మక వేడుక, వివిధ వేదికలలో 100కి పైగా డిజిటల్ సృష్టికర్తల పేజీలు మరియు ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడి, డిజిటల్ రంగంలో మునుపెన్నడూ చూడని ఘనతను సాధించింది. వేడుక యొక్క ముఖ్య ఘట్టాలు, ముఖ్యంగా విజయ్ దేవరకొండ చేతుల మీదుగా 'తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్' సభ్యత్వ కార్డు మరియు మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా హెల్త్ కార్డ్‌ను ప్రారంభించడం ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరువయ్యాయి. డిజిటల్ సృష్టికర్తలు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, అలాగే వృత్తిపరమైన వృద్ధిని పెంపొందించడంలో 'తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్' యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమాలు నొక్కి చెబుతున్నాయి.

# కృతితో డేట్ చేయాలంటే కనీస అర్హతలు?



1-నేనొక్కడినే సినిమాతో కథానాయికగా పరిచయమైన కృతి సనోన్, ప్రస్తుతం బాలీవుడ్ లో బిజీ హీరోయిన్ గా ఏల్తోంది. ఒక్కో సినిమాకు 3-4కోట్ల రేంజు పారితోషికం అందుకుంటున్న ఈ బ్యూటీ కెరీర్ బెస్ట్ ఫేజ్ లో ఉంది. హిందీ పరిశ్రమలో కాంపిటీషన్ ని తట్టుకుని ప్రతిభతో నిలదొక్కుకుంది ఈ అమ్మడు. ఇటీవలే రిలీజైన క్రూ బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ చిత్రంలో కృతి నటనకు మంచి పేరొచ్చింది. తాజా ఇంటర్వ్యూలో కృతి సనోన్ తాను డేటింగ్ చేసే వ్యక్తి అర్హతల గురించి వెల్లడించింది. రాజ్ షమనితో పోడ్ క్యాస్ట్‌లో కృతి మాట్లాడుతూ-`మీరు హాలీవుడ్ నటుడు ర్యాన్ గోస్లింగ్ లా హాట్‌గా ఉన్నా నాకు నచ్చరు. నేను పూర్తిగా శ్వేతజాతీయుడికి పడిపోను. హాట్‌గా ఉండి ఉండొచ్చు కానీ నేను భారతీయుడు కాని వ్యక్తిని ఇష్టపడను. స్వదేశీ యువకుడితో డేటింగ్ చేయడానికే ఇష్టపడతాను` అని అంది. `నేను దేశీగాళ్‌ని కాబట్టి, నాకు కనీసం హిందీ అర్థం చేసుకునే భాగస్వామి కావాలి. అతడు భాష మాట్లాడకపోతే సమస్యే. నా మనసులోంచి హిందీ వస్తుంది. నేను ఎప్పుడూ ఇంగ్లీషులో మాట్లాడలేను. నేను ఇంగ్లీష్ పాటలకు ఎక్కువ సేపు డ్యాన్స్ చేయలేను. నేను హిందీ పాటలు, పంజాబీ పాటలను ప్లే చేస్తాను` అని అంది. అలాగే పంజాబి, హిందీ పాటలకు డ్యాన్సులు చేసే వ్యక్తితో డేటింగ్ చేస్తానని కూడా హింట్ ఇచ్చింది. కృతి సనోన్ గతంలో ఆదిపురుష్ చిత్రీకరణ సమయంలో ప్రభాస్ తో డేటింగ్ చేసిందని పుకార్లు షికార్ చేసాయి. కానీ ఆ పుకార్లను స్వయంగా ఖండించింది. ప్రభాస్ మంచి స్నేహితుడు మాత్రమేనని వెల్లడించింది. ఇటీవల క్రికెటర్ ఎం.ఎస్.ధోని స్నేహితుడు కబీర్ బహియాతో డేటింగ్ చేస్తోందని పుకార్లు ఉన్నాయి. ఈ జంట చేయి చేయి కలిపి లండన్ వీధుల్లో షికార్ చేస్తున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. కానీ కృతి డేటింగ్ గురించిన ప్రశ్నలకు అస్సలు స్పందించడం లేదు.

# సుహాస్ హీరోగా ఓ భామ అయ్యో రామ



వైవిధ్యమైన చిత్రాలతో నటుడిగా తనకంటూ ఒక ప్రత్యేక మార్క్‌ను క్రియేట్ చేసుకున్న కథానాయకుడు సుహాస్. ఆయన హీరోగా నటిస్తున్న మరో వైవిధ్యమైన ప్రేమకథా చిత్రం ఓ భామ అయ్యో రామ. మాళవిక మనోజ్ హీరోయిన్. ఈ చిత్రం షూటింగ్ చిత్రీకరణ పూజా కార్యక్రమాలు శనివారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ దైవసన్నిధానంలో ప్రారంభమయ్యాయి. వి ఆర్ట్స్ అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తాళ్లపు రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ గోదాల దర్శకుడు. హీరో, హీరోయిన్‌పై చిత్రీకరించిన ముహుర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు క్లాప్ నిచ్చారు. దర్శకుడు వశిష్ట కెమెరా స్విచ్చాన్ చేశారు. మరో దర్శకుడు కొలను శైలేష్ బౌండెడ్ స్క్రిప్ట్‌ను దర్శకుడికి అందజేశారు. టైటిల్ పోస్టర్‌ను దర్శకులు విజయ్ కనకమేడల, కిషోర్ తిరుమల, నిర్మాత సుదర్శన్ రెడ్డి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కథానాయకుడు సుహాస్ మాట్లాడుతూ దర్శకుడు మారుతి గారి దగ్గర డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నప్పటి నుంచి నాకు దర్శకుడితో పరిచయం వుంది. మంచి కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. నా అభిమాన నటులతో నటించే అవకాశం నాకు ఈ సినిమాతో దొరికింది. ఎప్పుడెప్పుడు ఈ చిత్రం షూటింగ్‌కు వెళదామా అని ఎదురుచూస్తున్నాను అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ దర్శకుడు రాసుకున్న కథకు తగిన విధంగా మంచి ఆర్టిస్టులు, టెక్నిషియన్స్ కుదిరారు. అంతా ఫ్రెండ్లీ వాతావరణంలో ఈసినిమా చేస్తున్నాం. సినిమా ప్రారంభం నుంచే మంచి పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ హాస్యనటుడు అలీ, సినిమాటోగ్రాఫర్ మణికందన్, సంగీత దర్శకుడు రథన్, ఆర్ట్ దర్శకుడు బ్రహ్మ కడలి, కో ప్రొడ్యూసర్ ఆనంద్ గడగోని తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల బతుకులు మారే చిత్రం కైజర్

సహచారి క్రియేషన్స్ బ్యానర్‌పై రోహన్ కులకర్ణి నిజజీవిత కథ ఆధారంగా తెరకెక్కిన వెబ్ సిరీస్ చిత్రం కైజర్. యంగ్ డైరెక్టర్ వికాస్ చిక్బల్లాపూర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈస్ట్ వెస్ట్ ఎంటర్ టైన్మెంట్ డిస్ట్రిబ్యూటర్ లో ప్రముఖ ఓటీటీ సంస్థలు అమెజాన్ ప్రైమ్, ఎమ్ఎక్స్ ప్లేయర్లలో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆటో డ్రైవర్ల కష్టాలు ఎలా ఉంటాయి, వారిని ఆదుకోవడానికి రోహన్ కులకర్ణి ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు. రోకు యాప్ ఆటో డ్రైవర్లకు ఎలా ఉపయోగపడుతుందో ఈ సినిమాలో అద్భుతంగా చూపించినట్లు డైరెక్టర్ వికాస్ చిక్బల్లాపూర్ వివరించారు. డైరెక్టర్ వికాస్ ఇంకా మాట్లాడుతూ.. ఈ కథను ప్రతీ ఆటో డ్రైవర్‌కు చేరవేయాలని దానికి మీడియా సపోర్ట్ కావాలి అన్నారు. కైజర్ చిత్రం రోహన్ కులకర్ణి రియల్ స్టోరీ అని పేర్కొన్నారు. రోకు కాన్సెప్ట్ పైనా సినిమా తీయాలి అనే ఆలోచన వచ్చిన వెంటనే కథను సిద్ధం చేసుకోవడం, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ ఇలా అన్ని పనులు చాలా తొందరగా అయిపోయాయి అని డైరెక్టర్ తెలిపారు. సినిమాలో చాలా మంది రియల్ ఆటో డ్రైవర్లను చూపించాము అని తెలిపారు. డైలాగ్స్ రైటర్ ఫణీకి, సీనియర్ యాక్టర్లు కోటేశ్వరరావు, ప్రసాద్, హీరో రవి మహదాస్యమ్ ఈ సినిమాకు పనిచేసిన అందరికీ థ్యాంక్స్ చెప్పారు. ఇక సినిమాలో సృజన గోపాల్ కేవలం స్టోరీ, స్క్రీన్ ప్లే నే కాదు అన్ని పనులు తనదే అన్నట్లు చాలా యాక్టీవ్ గా చేశారు అని వెల్లడించారు. ఇక ఈ సిరీస్ ను జనాల వద్దకు నేను తీసుకెళ్తా అని ముందుకొచ్చిన ఈస్ట్ వెస్ట్ ఎంటర్ టైన్మెంట్ అధినేత రాజీవ్ కు ధన్యవాదాలు తెలిపారు. స్టోరీ, స్క్రీన్ ప్లే రైటర్ సృజన గోపాల్ మాట్లాడుతూ.. చిన్న కాన్సెప్ట్ ప్రజలకు తెలియాలి అన్నా, చిన్నా, పెద్ద సినిమా అనే తేడా లేకుంటా కంటెంట్ ని ముందుకు తీసుకెళ్లే మీడియాకు థాంక్స్ చెప్పారు. డైరెక్టర్ వికాస్ ఇక నెలలోనే సినిమా పూర్తి చేశారు అంటే మాములు విషయం కాదు. దాన్ని వికాస్ సాధించి చూపించారు అని తెలిపారు.



# 'మంజుమ్మల్ బాయ్స్' ట్రైలర్ విడుదల

సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలలో చిదంబరం ఎస్ పొదువల్ దర్శకత్వం వహించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్ 'మంజుమ్మల్ బాయ్స్' ఇండస్ట్రీ హిట్ అయ్యింది. మల యాళంలోనే 200 కోట్లకు పైగా గ్రాస్‌తో ఈ సంవత్సరం ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. పరవ ఫిలింస్ పతాకంపై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రం తమిళంలో కూడా మంచి విజయం సాధించింది. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకులకు ముందు ఈ సర్వైవల్ థ్రిల్లర్‌ను తీసుకువస్తోంది. తెలుగు వెర్షన్‌ను నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 6న తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా విడుదల కానుంది. తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.



హ్యాపీ-గో-లక్కీ యంగ్ ఫ్రెండ్స్ బ్యాచ్ తమిళనాడులోని కొడైకెనాల్‌కు డ్రీం టూర్ కి వెళ్తారు. వారు హిల్ స్టేషన్ తో పాటు కమల్ హాసన్ 'గుణ' చిత్రీకరించబడిన డెవిల్స్ కిచెన్ అని పిలువబడే గుణ కేవ్స్ ను ఎక్స్ ప్లోర్ చేస్తారు. దురదృష్టవశాత్తు, స్నేహితుల్లో ఒకరు గుహలోని లోతైన గుంటలలో ఒకదానిలో పడిపోతాడు, మిగతా వారు భయాందోళనలకు గురౌతారు. మిగాతా అంతా ఆ వ్యక్తిని రక్షించే రెస్క్యూ మిషన్ గురించి. ట్రైలర్ సూచించినట్లుగా, చిత్రం కూడా హోప్, గ్రిట్ గురించి ఉంది. ఇది నిజమైన కథ ఆధారంగా రూపొందించబడింది. ఓపెనింగ్ పార్ట్స్ బ్యాచ్ స్నేహాన్ని చూపిస్తే, చివరి సగం భావోద్వేగాలు, థ్రిల్స్‌తో నిండి ఉంటుంది. దర్శకుడు చిదంబరం సర్వైవల్ థ్రిల్లర్‌ను అద్భుతంగా తీశారు.



# 'పైలం పిలగా' ఫస్ట్ లుక్ పోస్టర్

చిరంజీవికి అభిమానులుంటారు బాలయ్య బాబు కి అభిమానులుంటారు, అమితాబ్ కు ఉంటారు, రజనికి ఉంటారు, సచిన్ కు ఉంటారు, ధోని కి ఉంటారు. కానీ అంబానీకి ఎవరైనా అభిమానులుంటారా? ఒకడున్నాడు, వాడి పేరు శివ.... 21 ఏళ్ల పిలగాడు. అంబానీకి అర వీర అభిమాని. ఉద్యోగం వ్యవసాయం కాదు, వ్యాపారం చేసి వేలు , కాదు కోట్లు, కాదు కాదు వేల కోట్లు సంపాదించాలని వీడి ఆశ. అదృష్టానికో, దురదృష్టానికో ఉన్న ఉళ్లోనే వీడికి కోట్లు సంపాదించే అవకాశం వస్తుంది. కానీ చీమకు ఏనుగు ఆహారంగా దొరికిన పరిస్థితి. ఎత్తుకెళ్లి పుట్టలో పెట్టుకోలేదు, తిని అరిగించుకోలేదు. ఈ లోపు వేట కుక్కలు, గుంట నక్కలు, హైనాలు, రాబందుల్లాంటి మనుషులను, వైకుంఠపాళి వ్యవస్థలోని అధికార పాములను తప్పించుకుంటూ తట్టుకొని ఈ శివ అనే చిరు చీమ ఏ నిచ్చెనలెక్కి, ఏ చుక్కలనందుకున్నాడో చెప్పే హాస్య భరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా!' విలువ లేని వ్యవసాయం చేయలేక, వలస పోయి కార్పొరేట్ బానిస అవలేక ఉన్న ఊళ్ళో నే ఎంట్రప్రెన్యూర్ గా మారి పది మందికి పని కల్పించి, అంబానీల లక్షలు, కోట్లు సంపాదించాలని అత్యుత్సాహం తో కలలు కన్నా ఓ మధ్యతరగతి యువకుడు, పద్మవ్యూహపు మన బ్యూరోక్రసీ వ్యవస్థ లో సమస్త అవస్థలు పడుతూ ఏ ప్రస్థం చేరుకున్నాడో చెప్పే హాస్యభరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా!'


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.